# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం, 30 సెప్టెంబర్ 2024 సంపుటి: 17 సంచిక: 143 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మహిళల కోసమే మరిన్ని.. ఆసుపత్రులు

### మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత..

వైద్యశాలల సంఖ్య పెంచుతాం

రోజు రోజుకీ కేన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది

మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు పెరుగుతున్నాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్–2024 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని తమ ప్రభుత్వం నమ్ముతున్నదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళాభ్యుదయం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని సీఎం వివరించారు. కుటుంబంలో కీలక బాధ్యతలు నిర్వహించే మహిళల ఆరోగ్యం చాలా కీలకమని తమ ప్రభుత్వం భావిస్తోందని, అందుకే రాబోయే

మిగతా 2లో..



గత ప్రభుత్వం పది ఏళ్ళుగా తెలంగాణలో ఆడపడుచులకు బతుకమ్మ కానుకను చీరాల రూపంలో ఇస్తూ మహిళల ఆనందంలో పాలుపంచుకుంది. తెలంగాణ ప్రజల జీవనాడి బతుకమ్మ. అందుకే ఈ ఆట కొన్ని కోట్ల మంది ప్రజలు ఈ పండగని కన్నుల పండుగగా జరుపుకుంటారు. ఇక ఆ పండుగనాడు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కానుకలు తెలంగాణ మహిళా మణులకు సమర్పిస్తుంది. ఇది ప్రతి సంవత్సరం ఒక సాంప్రదాయంగా వస్తోంది. గడిచిన 10 ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందమైన చీరలను సమర్పించుకుంది. అయితే ఈసారి ప్రభుత్వాన్ని చేపట్టిన సీఎం రేవంత్.. బతుకమ్మ కానుకని మార్చబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## బతుకమ్మ చీరకు ప్రభుత్వం స్వస్తి?!

నగదు రూపంలో అందజేసేందుకు కసరత్తు!

### బతుకమ్మ కానుకని మార్చబోతున్న ప్రభుత్వం

- రెండుమూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం
- బతుకమ్మ కానుక మార్పుతో నేతన్నకు పస్తులు!!
- చీరాల ఆర్డర్లతో గతంలో చేతినిండా పని..
- నేడు ప్రభుత్వ నిర్ణయంతో రోడ్డున పడనున్న కష్టజీవి
- మళ్ళీ చేనేత వస్త్రాలకు గడ్డు కాలమే

### చీరలు స్థానంలో ప్రతి మహిళ అకౌంట్ లోకి నగదు!

### 500 రూపాయలు ఇచ్చేందుకు అడుగులు

ప్రజాజ్యోతి డెస్క్, హైదరాబాద్: రాబోతున్న రెండు మూడు రోజుల్లో ఈ విషయం పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రకటన చేయనుంది. అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు... చీరలు స్థానంలో ప్రతి మహిళ అకౌంట్ లోని 500 రూపాయలు చొప్పున జమ చేయబోతున్నట్లు సమాచారం. ఆ సంఖ్య పెంచబోతున్నట్టు కూడా గుసగుసలు వినబడుతున్నాయి. అయితే డబ్బులు ఇవ్వడం వెనకాల సీఎం రేవంత్ ప్రణాళిక చాలా అర్థవంతమైనది అని చెప్పుకోవచ్చు. ఎందుకనగా, గత ప్రభుత్వం బతుకమ్మ పండగకి చీరలు పంపిణీ చేసి అభాసు పాలయ్యింది. విషయం ఏమిటంటే? చీరలు కానుకగా ఇస్తామని పీలికలు పంపిణీ చేశారు.. అని తెలంగాణ మహిళ ఆడపడుచుల చేతనే కెసిఆర్ ప్రభుత్వం నానా తిట్లు తిన్నది. కెసిఆర్ ప్రభుత్వం దిగిపోవడంలో

## పేదలకో న్యాయం.. పెద్దలకు మరొకటా?

### హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతారా?

### ఇక.. బుల్డోజర్లకు అడ్డం పడుకుంటాం



- పథకాలకు లేని డబ్బులు ఇప్పుడెలా వచ్చాయి ?
- మీ కన్నీళ్లు చూస్తుంటే..
- రాతి గుండె కూడా కరిగిపోతుంది..
- కానీ రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో
- 1908లో నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే..
- పేదలకు ఇండ్లు లేకుండా చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం
- మాజీ మంత్రి హరీష్ రావు

**కూల్చివేతలపై బీఆర్ఎస్ పోరుబాటు**

అక్రమ నిర్మాణాలపై రాజీ పడనంటూ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముందుగా కొడంగల్‌లో కుంటలో కట్టిన తన ఇంటి గురించి ప్రస్తావించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం రాజధానిలోని హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పార్టీ నేతలు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులకు బీఆర్ఎస్ నేతలు ధైర్యం చెప్పారు. బాధితులకు అండగా ఉంటామని ప్రకటించారు. 'కొడంగల్‌లోని సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు సర్వే నంబర్ 1138లో ఉంది. కుంటలో ఉన్న ఆ ఇంటిని ముందు కూలగొట్టించాలి. అలాగే, దుర్గం చెరువు ఒడ్డున ఉన్న మీ సోదరుడి ఇల్లూ..ఎఫ్టీఎల్ పరిధిలోనే ఉంది. దానికి నోటీసులిచ్చి సరిపెట్టారు. మీ కుటుంబానికి ఒక రూల్, గరీబులకో నియమం ఉంటుందా?' అని నిలదీశారు. పేదలకు నీడ లేకుండా చేసేందుకే మూసీ కూల్చివేతలు మొదలుపెట్టారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల అమలుకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం రూ. 1.5 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణకు డీపీఆర్ రెడీ చేస్తున్న సర్కారు.. రూ.150 కోట్లతో కనీస వైద్య సదుపాయాలు కల్పించలేకపోవటం వింతగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ లేవని, సర్కారు ఆసుపత్రుల్లో మందులు లేవని, 7 నెలల నుంచి మధ్యాహ్న భోజన బిల్లులు రావట్లేదన్నారు. పాలన పక్కనపెట్టి మూసీ సుందరీకరణ అంటూ పేదల ఇండ్లు కూల్చే పనికి పూనుకోవటమేంటో

మిగతా 2లో..

## రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు

ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కానివ్వొద్దు

రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహశీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి

మిగతా 2లో..



### రూ.32,237 కోట్లతో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ

హైదరాబాదులో కొత్తగా ఏర్పాటయ్యే ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు

6 కారిడార్లలో 116.2 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు

ఒకటిన్నర కిలోమీటరు దూరం భూగర్భంలో ప్రయాణించనున్న మెట్రో

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులను రూ.32,237 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండో దశలో... కొత్తగా ఏర్పాటవుతున్న ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు

మిగతా 12లో..

### తెలంగాణపై ప్రధాని ప్రశంసలు

తెలంగాణ ప్రజలు సరికొత్త రికార్డు సాధించారు

అనుకున్న లక్ష్యం కంటే మొక్కలను అధిక సంఖ్యలో నాటారు

మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

తెలంగాణపై ప్రశంసల వర్షం కురిపించిన ప్రధాని

తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా, జరిగిన 114వ

మిగతా 12లో..

### బాలికపై యువకుడి అత్యాచారం...

ఆగ్రహంతో నిందితుడి ఇంటికి నిప్పు పెట్టిన గ్రామస్థులు.

సిద్దిపేట జిల్లా గురువన్నపేటలో ఉద్రిక్తత

కార్లు ధ్వంసం చేసిన మహిళలు

నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు

అభంశుభం తెలియని బాలికపై అత్యాచారం చేసిన యువకుడిపై గ్రామస్తులు మండిపడ్డారు. ఇదేం పనంటూ నిలదీసేందుకు నిందితుడి ఇంటికి వెళ్లారు. అయితే, అప్పటికే

మిగతా 12లో..

## అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం

జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణలో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. కరీంనగర్–హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్–2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు.

అంతకుముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ

మిగతా 10లో..

# సంపాదకీయం


## ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని బతుకుతున్నారు

చిత్ర పరిశ్రమ..అది దేశంలో ఏభాషలో అయినా కావచ్చు..ఆడవాళ్లను లొంగదీసుకోకుండా నడిచిన దాఖలాలు లేవు. చిత్రపరిశ్రమలోకి ఉత్సాహంగా వచ్చిన మగువలను మృగాళ్లు..వదలడం లేదు. అక్కడ విలువలు మృగ్యం. మగ పెత్తనమే ఎక్కువ. ఆడవాళ్లంటే నీచాతినీచంగా వ్యవహరిస్తున్న ఘటనలు ఎన్నో చూశాం. ఓ రకంగా సమాజంలో మగసామ్రాజ్యం ఎక్కడైనా ఉందంటే అది చిత్ర పరిశ్రమ అని చెప్పక తప్పదు. ఇటీవల మాలీవుడ్ అంటే..మళయాలంలో కాస్టకౌచింగ్ దుమారం రేపింది. కేరళలో జస్టిస్ హేమ కమిటీ నివేదిక తర్వాత ఒక్కసారిగా అగ్నిపర్వతం బద్దలయ్యింది. అక్కడ జరుగుతున్న దారుణాలు బయటపడ్డాయి. నీతి వాక్యాలు వల్లించే వారి బండారం బయటపడింది. అమ్మ కమిటీకి మోహన్ లాల్ రాజీనామా చేశారు. వాడుకోవడం ...వదిలేయడం చిత్రపరిశ్రమలో షరామూమూలు అన్న ప్రచారం ఉండనే ఉంది. ఈ క్రమంలో వివిధ సినీ కమిటీల బాధ్యులు లైంగిక వేధింపుల, దాడుల ఆరోపణలని ఎదుర్కొని రాజీనామా చేశారు. కొంతమందిపై కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ చిత్ర పరిశ్రమలోని స్త్రీల పని పరిస్థితులు బాగుచెయ్యటానికి అనేక కొత్త సూచనలు చేస్తున్నారు. ప్రభుత్వం విధిలేని పరిస్థితిలో కార్యాచరణకు పూనుకుంది. ఇదే క్రమంలో నటీమణులు ఒక్కొక్కరుగా తమకు జరిగిన అనుభవాలను, బాధలను బయటపెడుతున్నారు. నిజానికి ఆడవాళ్లు ధైర్యం చేసి చిత్రపరిశ్రమలోకి రాకుంటే...విర్రవీగుతున్న మగాళ్లు ఏమవుతారు. ఆడవేశాలు కూడా వారే వేసుకుంటారా అన్నది ఆలోచన చేయాలి. స్త్రీలు భీష్మించుకుని చిత్రరంగంలోకి రాకుంటే ..డ్రామా కంపెనీల్లాగా చిత్రపరిశరమ దుర్గతిని ఎదుర్కోక తప్పదు. నీతి వాక్యాలు వల్లిచే హీరోలు, నిర్మాతలు, దర్శకులు దీనిపై ఆలోచన చేయాలి. చిత్రపరిశ్రమను ఆదర్శం గా నిలపడానికి కృషి చేయాలి. పని స్థలాల్లో స్త్రీల లైంగిక వేధింపుల గురించి తెలుగు సమాజాల్లో జరుగుతున్న చర్చ దేశంలో ఇతర చోట్ల జరుగుతున్న చర్చలకి పూర్తి వ్యతిరేకంగా ఉంది. బెంగాల్‌లో ఆర్‌జి కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటన తర్వాత ఆ రాష్ట్రంలో హింసా సంస్కృతి గురించే కాకుండా, పని స్థలాల్లో లైంగిక వేధింపులు, దాడుల్ని సమర్థించే సంస్కృతి గురించి అందరూ మాట్లాడుతున్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎంతోమంది వాదిస్తున్నారు. అయితే ఎన్ని ఘటనలు జరుగుతున్న..కుక్కతోక వంకర అన్న చందంగా మన దగ్గర మాత్రం ఇలాంటి చర్చలు జరగటం లేదు. పరిశ్రమలో ఆడవాళ్ళ పని పరిస్థితుల గురించి అస్సలు ఎవ్వరూ మాట్లాడటంల్లేదు. వారిని తోటివారుగా గౌరవించడం లేదు. ఇలా తమిళనాడు, బాలీవుడ్, ఒక్కటేమిటి అన్ని భాషల్లోనూ చిత్రపరిశ్రమలోకి రావాలనుకున్న...వచ్చిన మహిళలు వివక్షను, వేధింపులను ఎదుర్కొంటున్నారు. నిజానికి పనిప్రదేశాల్లో అన్ని చోట్లా ఇదే దుస్థితి ఉంది. కాకపోతే చిత్రపరిశ్రమలో కాస్తా ఎక్కువగా ఉంటుందని చర్చించుకోవాల్సి వస్తోంది. తెలుగు సినిమా పరిశ్రమలో పేరున్న డాన్స్ మాస్టర్ జానీ మీద అతని అసిస్టెంట్ దాఖలు చేసిన లైంగిక వేధింపులు, దాడికి సంబంధించిన ఫిర్యాదు గురించిన చర్చ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో వందలాది మందిని కదిలించింది. అయ్యో జానీ మాస్టార్ అంటూ నీతులు వల్లిస్తున్నారు. ఆ అమ్మాయి సొంతంగా బతుకీడుద్దామనుకుంటున్న తరుణంలో కూడా వేధింపులకు పాల్పడ్డ జానీ తీరును ఖచ్చితంగా ఎండగట్టాల్సిందే. ఆమె ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే ..ఎందుకు ఫిర్యాదు చేసింది..ఇన్నాళ్లూ ఇష్టంతోనే అతడితో ఉంది కదా? ఆమెను ఎవరు వాడుకుంటున్నారు. అతని పట్ల అసూయతోనే ఈ ఫిర్యాదు చేయించారు అంటూ నస పెడుతున్న వారు నిజాలు ఆలోచన చేయాలి. ఇటువంటి వాదనలతో నిజాలను పక్కదారి పట్టించలేరు. సోషల్ మీడియా ఇదే వాస్తవమన్న అభిప్రాయాన్ని కలుగచేస్తోంది. తెలుగు సినిమా పెద్దలు కూడా నేరం రుజువయితేనే అతని మీద చర్యలు తీసుకోవాలి అంటూ ఆయనకి పరోక్షంగా మద్దతు కూడగడుతున్నారు. జానీ మాస్టర్ అలా చేయడని కొందరు వంతపాడుతున్నారు. ఎవరు ఎలాంటి వారన్నది ఇలా ఆరోపణలు యటకు వచ్చినప్పుడే కదా తెలిసేది. 2018లో శ్రీరెడ్డి, ఇతర కళాకారులు తెలుగు సినీ పరిశ్రమలోని పురుషాధిపత్య సంస్కృతినీ, లైంగిక దాడీనీ తమ నిరసనల ద్వారా అందరి ముందుకీ తెచ్చారు. అప్పుడు ఆమెను వెక్కిరించినవారు, ఈసడించుకున్న వారే ఎక్కువ. డ్రగ్స్‌తో పట్టుబడ్డప్పుడు కూడా ఇలాగే వాదిస్తున్నారు. కానీ నిజాలను ఒపపుకోరు. తమకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని బతుకుతున్నారు. దాని జోలకి ఎవరూ రావద్దని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పరిస్థితి ప్రకారం కొత్తవాళ్ళకి పని చేసే అవకాశం రావాలన్నా, లేక అసోసియేషన్ కార్డు పొందాలన్నా కోఆర్డినేటర్లపైనా, పైనున్న మగ మాస్టార్లపైనా ఆధార పడాలి. వారికి లొంగి ఉంటేనే అసలు పనిచేసే అవకాశాలు వస్తాయి. పరిశ్రమ వారి మాటే వింటుంది. అందుకే జానీమాస్టర్ లాంటి వారు దీనిని అలుసుగా తీసుకుని లొంగగదీసుకుంటున్నారని అర్థం అవుతోంది.తనకంటే 20ఏళ్ళు చిన్నదైన అమ్మాయి, అదీ మైనారిటీ తీరని వయసులో ఉన్న అమ్మాయి పట్ల ఓ మాస్టర్ వ్యవహరించిన తీరుపైన చర్చించాలి. పరిశ్రమలో నిలబడడానికి వచ్చిన జూనియర్‌ను ప్రోత్సహించాల్సింది పోయి..బ్లాక్‌మెయిల్ చేసి కామవాంఛ తీర్చుకునే దగుల్బాజీలను ఎండగట్టాల్సిందే. సినిమా పరిశ్రమలో అత్యధిక శాతం తనకి మద్దతు ఇవ్వదని, వ్యతిరేకంగా మాట్లాడతారని తెలిసి కూడా ఆమె ఫిర్యాదుకు వచ్చిందంటే జానీ మాస్టర్ ఆమెను ఎంత తీవ్రంగా నియంత్రిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆమెతో పాటు పని చేసే డాన్సర్లు, ఇతర సంఘాల్లో ఉండే అనేక మంది స్త్రీలు, ఇంకా చెప్పాలంటే పరిశ్రమలో దాదాపు అందరు స్త్రీలు కూడా ఇటువంటి పరిస్థితిలోనే ఉన్నారని మనం అనుకోవచ్చు. వాళ్ళు చెయ్యలేని ధైర్యం ఆమె చేసినందుకు అభినందించాలి. మాలీవుడ్ లాగా టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ లాంటిది రావాలేమో. అలాంటి పరిస్థితి తెచ్చుకునే దాకా తెలుగు పరిశ్రమ రాకుండా ఉంటే మంచిది. పరిశ్రమలో ఉన్న సినీ దిగ్గజాలు ఈ దుస్థితిపై చర్చించాలి. పరిశ్రమ గౌరవాన్ని కాపాడాలి. తమకు చెడ్డపేరు రాకుండా చూసుకోవాలి. నిజానికి చెప్పాలంటే ఇలాంటి దుస్థితి అన్ని పరిశ్రమల్లో ఉంది. ఎక్కడ ఉన్నా దానిని ఎదరించాల్సిందే. నిలదీయాల్సిందే. సమర్థించే వారిని నిగ్గదీయాల్సిందే. అప్పుడే భయం అన్నది పుట్టుకుని వస్తుంది.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

### సిరియాపై అమెరికా దాడులు.. 37 మంది ఉగ్రవాదులు హతం! మృతుల్లో ఇద్దరు కీలక నేతలు

లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడులు తదితర పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా యుద్ధ విస్తరణ భయాల నడుమ.. అటు సిరియాలో అమెరికా బలగాలు విరుచుకుపడ్డాయి. వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం ప్రకటించింది. వారంతా ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందినవారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు వెల్లడించింది. అల్‌ఖైదా అనుబంధ 'హుర్రాస్ అల్-దీన్ గ్రూప్'నకు చెందిన ఓ సీనియర్ ఉగ్రవాదితోపాటు మరో ఎనిమిది మందిని లక్ష్యంగా చేసుకుని వాయువ్య సిరియాపై దాడి చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అంతకుముందు మధ్య సిరియాలోని ఐసిస్ శిక్షణ స్థావరంపై పెద్దఎత్తున వైమానిక దాడి నిర్వహించి.. 28 మంది ఉగ్రవాదులను అంతమొందించినట్లు చెప్పింది.తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు దెబ్బతిన్నట్లు అమెరికా ప్రకటించింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే, మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా.. గతంలో స్థానికంగా పెద్దఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్ గ్రూప్ మళ్లీ పడగ విప్పకుండా అడ్డుకునేందుకుగాను సిరియాలో అమెరికా ప్రస్తుతం దాదాపు 900 మంది భద్రత సిబ్బందిని మోహరించింది.



# మహిళల కోసమే మరిన్ని.. ఆసుపత్రులు

మొదటిపేజీ తరువాయి..

రోజుల్లో మహిళల కోసమే మరిన్ని ఆసుపత్రులు నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సుధా రెడ్డి, ఎంఈఐఎల్ ఫౌండేషన్ సంయుక్తంగా 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమాన్ని నిర్వహించటం





కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరముందని, అప్పుడే సమాజంలో మంచి మార్పు వస్తుందని వ్యాఖ్యానించారు. జీవనశైలి, కాలుష్యం, మారుతున్న పరిస్థితుల కారణంగా దేశవ్యాప్తంగా రోజు రోజుకీ కేన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోందని, ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు పెరుగుతున్నాయని, దీనిపై మహిళలకు అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. ముందస్తు పరీక్షలు నిర్వహించటం వల్ల సమస్యను వీలున్నంత మేర కట్టడి చేయవచ్చని వివరించారు.బ్రెస్ట్ కేన్సర్ పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ముఖ్యమంత్రి అభినందించారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు గచ్చిబౌలి స్టేడియం వద్ద ప్రారంభమైన ర్యాలీని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రారంభించగా, ముగింపు ర్యాలీకి ముఖ్యమంత్రి హాజరయ్యారు. అనంతరం రన్ విజేతలకు సీఎం నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. మూడు కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో 5 వేల మంది పాల్గొన్నారు. ఉదయాన్నే స్టూడెంట్స్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సహా అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులు పాల్గొన్న ఈ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది.

# పేదలకో న్యాయం.. పెద్దలకు మరొకటా?

మొదటిపేజీ తరువాయి..

అర్థం కావటం లేదన్నారు. మూసీలో మురికి నీరు రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కూలిపోయిందంటూనే అక్కడి నుంచే గోదావరి నీళ్లు తెస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గుండె కూడా కరిగిపోతుంది.. కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావాట్లేదు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు. లక్ష్యంగా ఉందన్నారు. అవసరమైతే బుల్డోజర్లకు అడ్డంగా ఉంటామని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని బాధితులకు ధైర్యం నూరిపోశారు. ఈ ప్రభుత్వం మీ ఇల్లు ముట్టుకోకుండా తామే ఒక రక్షణ కవచం లాగా నిలబడతామన్నారు. బుల్డోజర్ వచ్చినా, జేసీబీ



కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొడుతున్న ఇండ్లన్నీ 1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడిచ్చిన పట్టాల్లో కట్టినవేనని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి..? ఇందిరమ్మ పాలన అంటే పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేదని, కానీ మీ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నమన్నారు. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోందనీ, ఇకనైనా కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. పేదలఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హరీష్ స్పష్టం చేశారు. హైడ్రా పుణ్యమాని ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని, హైడ్రా పేరుతో బలవంతంగా ఇండ్లు ఖాళీ చేయిస్తామంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ఇకపై, బీఆర్ఎస్ తరపున బుల్డోజర్లకు అడ్డంగా కూర్చుంటామని, అయినా ఇళ్లను కూల్చాలనుకుంటే తమ మీది నుంచి బుల్‌డోజర్లు వెళ్లాల్సి ఉంటుందని ప్రకటించారు. మీ బాధ చూస్తుంటే.. నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్.. మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి బలిసినోళ్లకు ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా..? మీకు ఇబ్బంది వస్తే.. తెలంగాణ భవన్‌కు రండి.. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తామని బాధితులకు హరీశ్‌రావు భరోసానిచ్చారు. అత్యవసరమైతే ఫోన్ చేయండి..

పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.. రేవంత్‌రెడ్డి బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు.. మౌనం వీడి మూసీ సుందరీకరణ మానుకో. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుండ్రు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండని హరీశ్‌రావు సూచించారు.గాంధీ ఆస్పత్రిలో మందులు లేవు.. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించండని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. రేవంత్.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు. మొద్దు నిద్ర పోతున్న రేవంత్ రెడ్డిని తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినం. ఆపదొస్తే ఫోన్ చేయండి.. అర్ధగంటలో మీ ముందుంటా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేదలకు ఇండ్లు లేకుండా చేయడటమే రేవంత్ వచ్చినా ముందు మమల్ని ఎత్తాలి తప్ప.. మీ ఇళ్లను ఎత్తనిచే ప్రశ్నే లేదన్నారుమూసీని ఆక్రమించి భవనాలు కట్టినవారిని అడ్డుకోవట్లేదన్నారు. పెద్దల జోలికి పోవడం లేదు కానీ పేదల ఇండ్లు మాత్రం కూలగొడుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. పథకాలకు పైసలు లేవుకానీ పేదల ఇండ్లు కూలగొడుతారా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ అందరికి ప్రజాభవన్. బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందన్నారు. అర్ధరాత్రి వచ్చినా అండగా ఉంటామన్నారు. రేవంత్ రెడ్డి మౌనం వీడి.. స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మూసీపై ప్రతిపాదిన ప్రాజెక్టును విరమించుకోవాలన్నారు. గాంధీ దవాఖానలో సరైన వైద్యం అందట్లేదు. మూసీ పరివాహకంలో నిర్మాణాలకు గతంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి. చర్యలు తీసుకోవాలనుకుంటే ఆయా ప్రభుత్వాలపై తీసుకోవాలన్నారు.

## రాజా సింగ్ ఇంటి వద్ద రెక్కీ..

### పోలీసుల అదుపులో ఇద్దరు.. గన్, బుల్లెట్స్ స్వాధీనం

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నివాస గృహం వద్ద నలుగురు వ్యక్తులు రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో సైతం ఇటువంటి ఘటనలు రాజాసింగ్ ఇంటి వద్ద జరగగా.. ఎమ్మెల్యేకు పోలీసులు బందోబస్తును పెంచారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నిరంతరం ఏదో ఒక రాజకీయపరమైన అంశాలపై మాట్లాడుతూ ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్నారు. అలాగే హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించడంలో రాజాసింగ్ ఎప్పుడు ముందుంటారు. అటువంటి తరుణంలో రాజాసింగ్ ప్రాణాలకు ముప్పు ఉందన్న అభిప్రాయంతో%ౌ% బుల్లెట్ ప్రూఫ్ కారును సైతం పోలిస్ శాఖ ఏర్పాటు చేసింది. అయితే తాజాగా ఎమ్మెల్యే గృహం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించగా పోలీసులు అప్రమత్తమయ్యారు.పోలీసుల వివరాల మేరకు.. ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంటి పరిసరాల్లో నలుగురు అనుమానితులు సంచరిస్తున్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. అయితే స్థానికులు వారి కదలికలను గమనించి వారి వివరాలు అడిగేందుకు ప్రయత్నించారు.. అంతలోనే ఇద్దరు అక్కడి నుండి పారిపోయినట్లు సమాచారం. వారిలో ఇద్దరిని పట్టుకొని సోదా నిర్వహించిన స్థానికులు షాక్ కు గురయ్యారు. వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను గమనించగా.. రాజాసింగ్ ఫోటోలు, ఫోన్ లోనే గన్, బుల్లెట్లు కూడా కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన మంగళహాట్ పోలీసులు అనుమానిత వ్యక్తులను విచారించి షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ ఖాజాగా గుర్తించారు. గతంలో సైతం ఇదే తరహా ఎమ్మెల్యే ఇంటి వద్ద రెక్కీ నిర్వహించగా.. పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెంచారు. ఇంతకు వీరెవరు%ౌ % అసలు వీరి వెనుక ఉన్నదెవరు.. ఈ కుట్రకు



సూత్రధారులు ఎవరు? అనే పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. పారిపోయిన ఆ ఇద్దరి వివరాలు కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. మళ్ళీ ఇటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రత పెంచాలని, తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు కోరుతున్నారు. రాజాసింగ్ ఇంటి వద్ద రెక్కీ జరిగినట్లు సమాచారం అందుకున్న గోషామహల్ బీజేపీ నేతలు, కార్యకర్తలు వెంటనే ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ రెక్కీపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెక్కీ నిర్వహించిన వ్యక్తులు తన ఫోటోలు తీసి ముంబైకి పంపిస్తున్నారన్నారు. గతంలో తన ఇంటి వద్ద ఐఎస్ఐ తీవ్రవాదులు రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని కోరారు.

# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు."రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను



సానుకూలంగా పరిష్కరిస్తాం. తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తాం. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. ప్రభుత్వంలోని అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనది. అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారు. రాష్ట్రంలో మొత్తం 972 మంది తహశీల్దార్లు ఉన్నారు.. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాల సవరణకు.. క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం" అని పొంగులేటి తెలిపారు.

## మోదీని గద్దె దించె వరకు నా ప్రాణం పోదు

### కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే జమ్మూ ర్యాలీలో ఖర్గేకు అస్వస్థత

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లోని కథువా జిల్లా జస్రోటా ప్రాంతంలో ఆదివారం కాంగ్రెస్ ఎన్నికల ర్యాలీ జరిగింది. అయితే ఖర్గే ప్రసంగిస్తున్నప్పుడు ఆయన అనారోగ్యానికి లోనయ్యారు. దీంతో అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది ఆయనకు



సపర్యలు చేశారు. అనంతరం ఆయన ఆరోగ్యం కుదుటపడిందని, స్థిరంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకుడు గులాం అహ్మద్ మీర్ తెలిపారు. తర్వాత తన ప్రసంగం కొనసాగించిన ఖర్గే, తన ఆరోగ్యం బాగానే ఉందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు ఇప్పుడు 83 సంవత్సరాలు. మోదీని గద్దె దించె వరకు తన ప్రాణం పోదని, తాను బతికే ఉంటానన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ర్యాలీలో ప్రసంగించేందుకు ఖర్గే జస్రోటాకు వెళ్లారు. అంతకుముందు కతువాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో మరణించిన హెడ్ కానిస్టేబుల్‌కు ఖర్గే నివాళులర్పించారు. అక్కడ ఇద్దరు పోలీస్ సిబ్బంది గాయపడగా, ఒక ఉగ్రవాది మరణించారు.ఖర్గే ఆరోగ్యంపై అతని కుమారుడు, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జమ్మూ కాశ్మీర్‌లో జస్రోటాలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో కొద్దిగా అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. దీంతో ఆయన వైద్య బృందం చికిత్స చేసిందన్నారు. ఖర్గేకు రక్తపోటు తగ్గిందని, ప్రస్తుతం బాగానే ఉన్నారని చెప్పుకొచ్చారు.

## బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే.. ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సంవత్సరిక కార్యక్రమం లోపాల్గోన్నా జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ కొనేరు కృష్ణారావు

బెజ్జూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ) మండల కేంద్రానికి చెందిన రైతు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొంద్ర జెగ్గగౌడ్ తల్లి కొంద్ర బుచ్చమ్మ గారి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్,బెజ్జూర్ మండల ప్రాధమిక సహకార సంఘం మాజీ చైర్మన్ డోకె వెంకన్న,రంగనాయక ఆలయ కమిటీ చైర్మన్ తంగేడుపెల్లి మహేష్, ప్రసాద్,మాజి వార్డు సభ్యులు షౌకత్ ఆలీ ఖాన్,నాయకులు పుల్లూరి సతీష్ కుమార్,కొంద్ర రవి గౌడ్,అజీమ్,గోరిమియ్య, బిబ్బేరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్సీ దండే విఠల్

బెజ్జూర్సెప్టేంబర్29(ప్రజా జ్యోతి ) మండలంలోని బారెగూడ గ్రామానికి చెందిన రాదండి సత్తయ్య గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న సత్తయ్యను ఆదివారం వారి



ఇంటికి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకురావాలని ఎమ్మెల్సీ దండే విఠల్ సూచించారు వారి వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సీడం గణపతి టీపీసీసీ సభ్యులు. అర్షద్ హుస్సేన్. నాయకులు నాహిర్ అలీ .రేణికుట్ల పెంటయ్య. రామగిరి సంతోష్. తేలి రాజేష్ .డోకె మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన రావి మురాలి కృష్ణ

బెజ్జూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలో నరేందర్ గౌడ్ తల్లి కొంద్ర బుచ్చమ్మ సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి వారి



పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేసుకుంటూ నివాళులు అర్పించిన రావి మురళి కృష్ణ . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి. రవి, మధుసూదన్, కోట్రంగి రామకృష్ణ , జాహీద్ హుస్సేన్, అబ్దుల్ హకీమ్, నికాడి బాబురావు, సిరాజ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల ఆశ జ్యోతి కార్మిక నాయకుడు, కాక వెంకట స్వామి పేరును నూతన కూరగాయల మార్కెటికి పెట్టడానికి ఉన్న అభ్యంతరం



ఏంటో బీఆర్ఎస్ నాయకులు తెలపాలని మండిపడ్డారు. గత పాలకులు పది సంవత్సరాలలో చేయని పనులు పది నెలలు నుంచి చేసి చూపుతున్న మహానేత గడ్డం వినోద్ అన్నారు.

## నివాళులు అర్పించిన మంచిర్యాల జిల్లాయునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ.

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి నియోజక వర్గములోని కాశీపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన దుర్గం సుజాత అనే మహిళా ఇటీవలే అనారోగ్యముతో మృతి చెందారు.ఆదివారం రోజున వారి స్వగృహం దేవాపూర్ లో వారి కుటుంబన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెల్పినా రు. అనంతరం సంవత్సరికానికి హాజరై నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమ%శీ% లో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ జిల్లా కో కన్వీనర్ సుధాకర్ పటేల్ . జిల్లా కమిటీ మెంబర్స్ మాడావి. వెంకటేశ్వర్లు. ఆర్ ప్రియదర్శిని.జిల్లా ఆర్గనైసింగ్ జనరల్ సెక్రటరీ హరి బాబు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే:బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్



వెరబెల్లి అన్నారు.ఈ సందర్భంగా తాండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

గ్రామాలలో ప్రజలంతా అనారోగ్య బారిన పడి విష జ్వరాలతో ఇబ్బందులు పడతా ఉంటే ఎమ్మెల్యే హైదరాబాద్ లో ఉంటూ సమస్యలను గాలికి వదిలేసడని అన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ సరిగా లేకపోవడం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం డ్రైనేజీ క్లీన్ చేయకపోవడం వలన ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో గత ఎమ్మెల్యే మాదిరిగానే ఈ ఎమ్మెల్యే విఫలం అయ్యాడని అన్నారు.రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.తాండూర్ మండలంలోని ఐబి సెంటర్ లో కూరగాయల సంత వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభ్యత నమోదు పై మండల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతంగా కొనసాగుతుందని మండలంలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,సభ్యత్వ నమోదు కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి,సభ్యత్వ నమోదు జిల్లా కోకన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్,ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,తుకారాం,రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, బిజెపి నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,దుర్గ చరణ్, తుపాకుల చంద్రయ్య ఆవుల చందు,నాగభూషణం,పుప్పాల మహేష్,సతీష్,శ్రావణ్, తిరుమలేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డేద్రా, మాన్కపూర్ గ్రామాల్లో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### గ్రామంలో బాల వికాస్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### గిరిజన గుట్ట డేద్రా గ్రామానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### ఈసారి తారు రోడ్డుపై కష్టంతో వచ్చాను - మళ్ళీ బీటీ రోడ్డుపై వస్తానని హామీ

### మిషన్ భగీరథ నీరు వచ్చాకే కంటి నిండా నిద్రపోతున్నాం

### గిరిజన డేద్రా, మాన్కపూర్, ఉమర్ద గ్రామస్తులు

బజార్హత్నూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29
బజార్ హత్నూర్ మండలంలోని నక్సలైట్ ప్రబావిత ప్రాంతం ఉ



మర్ద, డేద్రా మరియు మాన్కాపూర్ గ్రామాలలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే గారిని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉమర్ద, డేద్రా గ్రామంలో మంజూరు అయిన బాల వికాస్ మినరల్ వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం మాన్కపూర్ గ్రామానికి వాగులు దాటుతూ చేరుకొని గ్రామస్తులతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీ కష్టాలను,



ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భూతాయి నుంచి డేద్రా 1 కోటి 75 లక్షలు మరియు డేద్రా నుంచి మాన్కపూర్ వరకు 1 కోటి 55 లక్షలు మరియు భూతాయి కె నుంచి ఉమర్ద వరకు 3 కోట్ల 77 లక్షలు మరియు భూతాయి కె నుంచి గిరిజాయ్ వరకు 1 కోటి 10 లక్షలతో బీటీ రోడ్లు మంజూరు చేశారని వాటిని ఈ దసర తర్వాత కచ్చితంగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడు దాం

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)
మహాత్మ జ్యోతిబాపూలే స్థా పించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా కొమరం భీమ్ భవన్ సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో "కుల నిర్మూ లన సదస్సు" నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే సావి త్రిబాయి ల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి న అనంతరం సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు జగన్ సింగ్ మాట్లాడుతూ ఆదిమ సమా జంలో మనుషులందరూ సమా నంగా జీవించారని అన్నారు. భారతదేశంపై ఆర్యుల దండ యాత్ర తర్వాత పరిణామ క్ర మంలో కులము ఏర్పడిందని అన్నారు. మనుషుల మధ్య వి వక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమిం చాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నే ర్పుతోందన్నారు. వృత్తుల ఆధా రంగా కులాన్ని ఏర్పాటు చేశా రని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకు లు, యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరా డాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిల బడాలని అన్నారు. వీటికి వ్యతి రేకంగా 1873 సెప్టెంబర్ 24 న జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పో రాట రూపాన్ని ఎన్నుకొన్నార న్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొం దించడంలో మహాత్మ జ్యోతి బా పూలే ఆదర్శనీయడని తెలిపా రు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు వి ద్య అందించే విధంగా ముందు కు నడిపారని అన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 151 సంవత్సరాలు గడి




చిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు.సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడిన ఎందరో మహా నుభావులను ఆదర్శంగా తీసు కొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి, లేకుండా చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో ఏ ఐ పి కె ఎంఎస్ జిల్లా అధ్యక్షులు కొడప సురేష్, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీడాం సాయికుమార్, కొమ్ముర అశోక్ , పిఓ డబ్లు నాయకులు సిఎచ్. తార బాయి, ఐఎఫ్ టి యు నా యకులు మనోజ్ , కుమ్ర శత్రు ఘన్, బుచ్చిరాం,సుందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

### సమగ్ర కుల గణన చేపట్టాలి.. బీసీల పై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

### బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్

### ఎన్టీఆర్ చౌక్ వద్ద బీసీల సత్యా గ్రహ దీక్ష

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శా తం రిజర్వేషన్లు ఇచ్చేంత వర కు పోరాడుతాం అని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజా రాం యాదవ్ అన్నారు. ఆది వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ చౌక్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహం ముం దర బీసీ జనసభ, బీసి కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వ హించిన బీసీల సత్యా గ్రహ దీక్ష లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు రిజర్వేష న్ కల్పించాలని నినాదాలు చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల జన గణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కో సం బీసీలు ఐక్యంగా పోరాడాల ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కా మారెడ్డి బీసీ డిక్లరేషన్ ను ఖ చ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలు నేర్వర్చట్లేదనీ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి తన కుల పొల్లకే పదవులు ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల ఓట్లు కావాలి,పదవులు మాత్రం వద్దా..? అని ప్రశ్నించా రు. బీసీల ఓట్లు కొల్లగొట్టడం కో సమే సీఎం చూస్తున్నారని అ న్నారు. ఈ కార్యక్రమంలో డాక్ట ర్ రవికిరణ్ యాదవ్, బీసీ సం ఘాల నాయకులు మేకల కృష్ణ, అవ్వారు వేణు కుమార్, గజెం ద్ర, కాశవేణి నారాయణ, హ న్మాండ్లు యాదవ్, ఈర్ల సత్య నారాయణ, పార్థ సారథి, అన్న దానం జగదీష్, రఘువీర్ యా దవ్, రవికాంత్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి వన్ టౌన్ సి ఐ దేవయ్య కి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి వన్ టౌన్ సి ఐ దేవయ్య కి ఘనంగా సన్మానం. రాష్ట్ర స్థాయిలో పోలీస్ శాఖ తరపున అందుకున్న సత్వర సేవల్లో మంచిర్యాల జోన్ లోని బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ కు 3వ స్థానం దక్కడం అభినందనీయం. దీనికి ఎంతగానో కృషి చేసినదుకు డీజీపీ చేతులమీదుగా రాష్ట్రస్థాయిలో అవార్డు



అందుకోవడం అభినందనీయమని " సి ఐ దేవయ్య " ని శాలువాతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజక వర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు రేగుంట రాజలింగు, 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు కుడికాల శివ శంకర్, ఇరుగురాళ్ల భాస్కర్, దాసారపు రమేష్, మంతెన శ్రీనివాస్, ఆయిల్ల రాజం పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కట్టా రాంకుమార్ విజయం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలో హెూరాహెూరీగా సాగిన ఆటో యూనియన్ ఎన్నికల్లో యూనియన్ పట్టణ అధ్యక్షుడిగా కట్ట రామ్ కుమార్ గెలుపొందారు. మొత్తం



380 ఓట్లు పోలవగా కట్ట రామ్ కుమార్కి 228 ఓట్లు మరో అభ్యర్థి పిల్లి ఆనంద్ కు 152 ఓట్లు పోలయ్యాయి. దీంతో 76 ఓట్ల మెజారిటీతో రాంకుమార్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు అయిన రాష్ట్ర జేఏసీ నాయకులు ప్రకటించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై పోరాడుతానని రాంకుమార్ అన్నారు.

## అక్టోబర్ 1 నుంచి పీజీ సీట్ల కోసం వెబ్ ఆప్షన్స్ పెట్టుకోండి

### బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ కోఆర్డినేటర్ మేడ తిరుపతి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సుల కోసం రెండవ




విడతలో భాగంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మొదటి విడత పీజీ అడ్మిషన్లలో ఇతర పీజీ కళాశాలల్లో చేరిన విద్యార్థులు సైతం రెండవ విడత బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని చెప్పారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లలో 9959269975, 9948075400, 9959539369, 7780418194 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## న్యాయవాది జి దినేష్ పాటిల్ కు భారతీయ రత్న అవార్డు ప్ర ధానం

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగా యత్ లింగ బలిజ సంఘం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగా ణ రాష్ట్ర హైకోర్టు న్యాయస్థానం న్యాయవాదిగా విధులు నిర్వ




హిస్తున్న జి దినేష్ పాటిల్ కు భారతీయ రత్న అవార్డు దక్కిం ది. ఆదివారం మహారాష్ట్రలోని పూనే లో గ్లోబల్ ఫౌండేషన్ బే ల్గావే ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమి టెడ్ ఆధ్వర్యంలో జరిగిన భార తీయ రత్న 2024 వ అవార్డు ను ఆదివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉదయ్ దేశ్ పాండే చే తుల మీదుగా అవార్డులు తీ సుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది జి దినేష్ పాటిల్ మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక, సాంఘిక న్యాయ సేవలకు గుర్తింపుగా ఈ అవా ర్డు లభించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రా బోయే రోజుల్లో మరిన్ని సామా జిక, సాంఘిక న్యాయ సేవలను అందిస్తానని అన్నారు. ఈ సం దర్భంగా పలువురు మిత్రులు, బంధువులు, ఆత్మీయులు, తె లంగాణ రాష్ట్ర లింగా యత్, లింగ బలిజ రాష్ట్ర నాయకులు, లింగాయత్ లింగ బలిజ కుల బాంధవులు తదితరులు జి దినేష్ పాటిల్ కు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులు ఇంకా మరింత సేవ చేయాలని పలువురు ఆయనను కోరారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అడ్డాకుల, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చాకలి రాములమ్మ గత కొన్ని రోజులుగా



అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరడి కొమ్మ మల్లేష్, జంగం శ్రీనివాసులు, కుమ్మరి శ్రీనివాసులు, గొడుగు ఆనంద్, స్టార్ శ్రీనివాసులు, చాకలి కృష్ణయ్య, కులపెద్దలు పాల్గొన్నారు.

## భరోసా కల్పిస్తున్న మాజీ సైనికుడు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్29:
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో సేవే మార్గంగా ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి సహాయం చేయడం ఆయన ఆయన ఆనవాయితీ





దీంట్లో భాగంగా అదే గ్రామానికి చెందిన మాజీ సైనికుడు కమ్మరి మహిపాల్ ఆర్థిక సహాయం చేస్తున్నాడు.గ్రామంలో ఎవరు చనిపోయినా వారి కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని మహిపాల్ తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్న మాజీ సైనికుడిని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.ఇలా చనిపోయిన కుటుబాలకు అదేరోజున దహన సంస్కారాలు నిర్వహించేందుకు తనవంతుగా సహాయం చేయడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తానని అన్నారు.

## పూర్వా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని వివేకనంద విద్యాలయం 1998 – 99 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని బికే ప్యాలెస్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా




పూర్వ విద్యార్థులు జరుపుకున్నారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆజ్ఞా సమ్మేళనంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఉషా రేకెత్తిస్తూ, అదే క్రమంలో పాత జ్ఞాపకాలను కలిసి నెమర వేసుకున్నారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ఏ స్థాయిలో ఉన్నారు తెలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి ,అశోక్ రెడ్డి, పాండు సురేష్ ,శ్రీను ,వెంకటమ్మ ,పూర్వ విద్యార్థులు వెంకట్ ,రాజేష్, పాండు, ఉమా, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అడ్వకేట్ రాజేందర్

సన్మానించిన ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ

అచ్చంపేట సెప్టెంబర్ 29( ప్రజా జ్యోతి ): నాగర్ కర్నూల్ జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ గా అచ్చంపేట పట్టణానికి చెందిన అడ్వకేట్ గంగాపురం రాజేందర్ ను కలిసి ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు గాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో అడ్వకేట్ రాజేందర్ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శ్రీరాం నాయక్, తాలూకా సలహాదారులు వెంకటేష్, ఉప్పునుంతల మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు రామచంద్రయ్య, రాములు,రాజు, స్వామి గౌడ్ రఘు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి కష్టాలపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కీలక ప్రెస్ మీట్

శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలో గత వారం రోజులుగా త్రాగు నీటి కొరత ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు,దీంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి త్రాగు నీటి సమస్యపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాకిటి శ్రీహరి ప్రైవేట్ కేబుల్ సంస్థలు ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరపడం వల్ల మిషన్ భగీరథ పైపులు పగిలి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందనీ,ప్రైవేట్ కేబుల్ సంస్థల తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వ అనుమతి లేనిదే త్రవ్వకాలు జరిపితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, గతంలో మక్తల్ నియోజకవర్గంలో సత్యసాయి ఎల్ఎన్టి ద్వార త్రాగు నీరు సరఫరా సక్రమంగా జరిగేదని,సత్య సాయి ఎల్ఎన్ టి ని మిషన్ భగిరథలో విలీనం చేసి మెగా కంపెనికి అప్పగించడంతో వారి నిర్లక్షం వల్ల నీటి కొరత ఏర్పడిందనీ,త్వరలో సత్యసాయి ఎల్ఎన్టి పథకాన్ని పునరుద్ధరిస్తామని, మక్తల్ నియోజకవర్గం త్రాగునీటి సౌకర్యార్థం కొరకై త్వరగా సంగంబండ జలాశయం వద్ద 430 కోట్లతో జలశుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదిక అందించామని ,దీంతో మక్తల్ నారాయణపేట దేవరకద్ర నియోజకవర్గాలకు పుష్కలంగా త్రాగునీరు అందుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సత్య సాయి బాబా వాటర్ సప్లై సిస్టం మీద జరిగేది, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రవేటు వ్యక్తుల చేతులకు వెళ్లడం వలన ఇట్టి త్రాగునీటి సౌకర్యం ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది, ఇకపై మక్తల్ నియోజకవర్గ ప్రజలకు త్రాగునీటి శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ,చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ తాయప్ప,మహమ్మద్ నూరుద్దీన్, మందుల నరేందర్,అబ్దుల్ రెహమాన్, ఫయాజ్,




కుమార్ గుప్తా,బి.గణేష్ కుమార్,మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ .రవికుమార్,గొల్లపల్లి నారాయణ, ఆనంద్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను,కె.నాగేందర్, వల్లంపల్లి లక్ష్మణ్,కావలి శంషాద్దీన్,గుడెబల్లూర్ నాగరాజ్ ,సాదిక్, వాకిటి శ్యామ్, అఫ్రోజ్, పూజ శివ, సురేష్ కుమార్, కల్లూరి గోవర్ధన్,మిస్కిన్ నాగరాజ్, అశోక్ గౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలను కేటాయించాలి

కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి.
టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగావారు మాట్లాడారు. గత 20, 30.ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీజర్నలిస్ట్ లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలుకేటాయించాలంటూగత ప్రభుత్వంహామీ ఇచ్చింది. 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించిపట్టించుకున్న పాపాన పోలేదని కాలూరి శీను ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవనస్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్,



కల్వకుర్తి ,అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు బండి విజయకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్ , సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన నీలి శ్రీనివాస్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 29:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్ర



వల్లి మండల కేంద్రానికి చెందిన నీలి శ్రీనివాస్ కు,చతిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ,సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గద్వాల గ్రంథాలయ చైర్మన్ గా నియమించిన సందర్భంగా నీలి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## వ్యూహంమార్చిన రేవంత్ సర్కార్!

- మూసీ కూల్చివేతలపై కొత్త ప్లాన్?
- గతంలోలా మాదిరి దూకుడుగా వెళ్లొద్దని హైడ్రాను ఆదేశించిందా?
- నిర్వాసితుల్ని బుజ్జగించి పంపాలే తప్ప బెదిరించొద్దని నిర్ణయం
- నిన్న సాయంత్రం నుంచి మార్కింగ్ నిల్చిపోయిన పరిస్థితి
- మూసీప్రాంతంలో హైడ్రా ఎంటర్ తో మొదలైన వ్యతిరేకత
- ప్రతిపక్షాలు సైతం బాధితులకు అండగా ఉంటామని ప్రకటన
- రంగంలోకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి
మూసీ నది పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలపై ప్రభుత్వం వెనక్కు తగ్గిందా? అమీన్ పూర్, సున్నం చెరువు,కత్వా చెరువు ప్రాంతాల్లో మాదిరిగా దూకుడుగా వెళ్లొద్దని హైడ్రాను ఆదేశించిందా?
నిర్వాసితుల్ని బుజ్జగించి పంపాలే తప్ప బెదిరించిఇప్పటికే ప్రకటించిన డబుల్ బెడ్రూంలకు మించి పరిహారం ఇవ్వాలని భావిస్తోందా? నిర్వాసితులను బుజ్జగించి పంపించాలే తప్ప బెదిరించి పంపొద్దన్న



నిర్ణయానికి వచ్చిందా? గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలను పరిశీలిస్తే ఈ ప్రశ్నలకు సమాధానం అవుననే వినిపిస్తోంది. సరిగ్గా ఆగస్టు 24న హీరో నాగార్జున కు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తో మొదలైన హైడ్రా దూకుడు పెంచిన విశయం తెల్సిందే!ఇటీవల అమీన్ పూర్, కూకట్ పల్లిలో చేపట్టిన కూల్చివేతల వరకు జోరుగా సాగింది. అన్ని వర్గాల వారు హైడ్రాతో పాటు ఆ సంస్థ కమీషనర్ రంగనాథ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. హైడ్రా మా ప్రాంతం లోనూ కావాలంటూ జిల్లాల నుంచి కూడా డిమాండ్లు వచ్చాయి. ఇటీవల ఖమ్మం, విజయవాడలో వర్షాలు కురిసిన సమయంలో హైడ్రా పేరు మరింతగా వినిపించింది. భవిష్యత్ లో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాకుండా కాపాడడానికి హైడ్రా లాంటి సంస్థలు తప్పకుండా కావాలన్న అభిప్రాయం వ్యక్తమైంది. కానీ గత కొన్ని రోజులుగా సీన్ రివర్స్ అయ్యింది.

### మూసీప్రాంతంలో హైడ్రా ఎంటర్ తో మొదలైన వ్యతిరేకత

మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రా ఎంటర్ అయిన నాటి నుంచి కొన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా ఏళ్ల క్రితం స్థలం కొనుక్కొని అన్ని రకాల అనుమతులతో ఇల్లు నిర్మించుకున్న వారు హైడ్రా, రేవంత్ సర్కార్ పై భగ్గుమంటున్నారు. అధికారుల సర్వే, మార్కింగ్ ను అడ్డుకుంటూ వారిని వెనక్కు పంపిస్తున్నారు. జీవితాంతం కష్టపడి ఇళ్లు కట్టుకుంటే ఖాళీ చేసి పొమ్మంటారా? అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రభుత్వాలే అనుమతులు ఇచ్చి మళ్లీ ఆ ప్రభుత్వాలే అవి చెల్లవు అనడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మీరిచ్చే డబుల్ బెడ్రూం ఇళ్లు

మాకు అవసరమే లేదని తేల్చి చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొన్ని కన్నీరు పెట్టిస్తున్నాయి కూడా..

### బఫర్ జోన్లో 8 వేల నిర్మాణాలు

మూసీ పరివాహక ప్రాంతంలో 50 మీటర్ల వరకు బఫర్ జోన్ గా గుర్తించింది ప్రభుత్వం. బఫర్ జోన్లో దాదాపు 8 వేల వరకు నిర్మాణాలు ఉన్నాయి.ఎఫ్ టీఎల్ లో 3000,



రివర్ బెడ్లో మరో 2100 వరకు నిర్మాణాలు ఉన్నట్లు ప్రభుత్వం చేపట్టిన సర్వేలో తేలింది. దీంతో ముందుగా నదీ గర్భంలో ఉన్న వారిని సామరస్య పూర్వకంగా తరలించిన తర్వాతనే మిగతా నిర్మాణాల జోలికి వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో చాలా మంది దూర ప్రాంతాల్లోని డబుల్ బెడ్రూం ఇళ్లలోకి వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదని ప్రభుత్వం గుర్తించింది. దీంతో స్థానికంగానే వీరికి డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వీరిలో ఎవరికైనా రేషన్ కార్డు లేకపోతే వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇంకా అవకాశం ఉన్న ప్రభుత్వ పథకాలన్నింటినీ ఆయా కుటుంబాల్లోని సభ్యులకు అందించాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇంకా నిర్వాసితుల పిల్లలను గురుకులాల్లో అడ్మిషన్లు ఇప్పించాలని కూడా అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

ప్రతిపక్షాలు సైతం ఈ బాధితులకు అండగా ఉంటామని ప్రకటించాయి. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, బీజేపీ నేత ఈటల రాజేందర్ బాధితుల తరఫున పోరాటం కూడా స్టార్ట్ చేశారు.
బీఆర్ఎస్ ఐతే బాధితుల సమస్యలు తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నంబర్ ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సైతం అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాల మార్కింగ్ ను ఆపేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో నిన్న సాయంత్రం నుంచి ఎక్కడా మార్కింగ్ జరగలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వాసితులతో కఠినంగా వ్యవహరించవద్దని బెదిరింపు ధోరణిలో మాట్లాడొద్దని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఒకవేళ కోపంలో నిర్వాసితులు ఏమైనా అన్నా కూడా ఆగ్రహానికి గురికావొద్దని చెప్పినట్లు తెలుస్తోంది.

## కొన్నే గ్రామంలో అంత్యక్రియలకు ఆర్ధిక సాయం అందజేత

* పేద కుటుంబాలను ఆదుకోవడంలోనే తృప్తి
* సామజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన వేముల సురేష్ అనారోగ్యంతో మృతిచెందాగా కొన్నే గ్రామ వాస్తవ్యులు సామజిక సేవకులు కోడూరు శివకుమార్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు.ఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.కొన్నే గ్రామంలో తనవంతుగా పేద కుటుంబాలను ఆదుకోవడంలోనేతృప్తి కలుగుతుందని పేదప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈకార్యక్రమంలో వేముల శ్రీనివాస్,కలకుంట్ల స్వామి,కోల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

* మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రం మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అమలవుతున్న పథకాలు అన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రతి అర్హునికి వారి ఇంటి వద్దకు తీసు కువెళ్లి ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న దళారీ వ్యవస్థ ఈ ప్రజా ప్రభుత్వంలో ఉండదని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తించి స్థానిక ఎలక్షన్స్ లో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కల్పిస్తారని అన్నారు. ఇటీవల కొన్ని పార్టీలు కొన్ని సంస్థలు ఎమ్మెల్యే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు పై దృష్ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను వక్రీకరించి బిజెపి బిఆర్ఎస్ పందాలో కొందరు నడుస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు మేధావులు అన్ని గమనిస్తూనే ఉంటారని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు అందరి ఆశీర్వాదంతోనే కె ఆర్ నాగరాజు గెలిచారని అధిక మెజారిటీతో అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందారని భవిష్యత్తులో స్థానిక సంస్థ ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు గెలుచుకుంటుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సువార్త, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు రతన్ రావు, మాజీ సర్పంచ్ బిలు నాయక్, మాజీ ఎంపీపీ రంగయ్య, రేవతి కుమార్, కోఠి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కనకయ్య, నరేడ్ల సంతోష్, పోకల శంకర్, ఎండి సర్వర్, దామర సదయ్య, దొనకి కొమురయ్య, నరసయ్య, సైదులు కనకరాజు, చల్ల వెంకన్న, గడ్డం జనార్ధన్, రాఘవులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినులు



**మరిపెడ,సెప్టెంబర్29 (ప్రజా జ్యోతి):** వురిమళ్ళ ఫౌండేషన్ మరియు అక్షరాల తోవ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వురిమళ్ళ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినులు నందిగామ స్వరూప, జి.లక్ష్మీ నందినిలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వారికి అరుదైన గౌరవం దక్కింది.ప్రతిభాపురస్కారాలను విద్యార్థినులకు ఈరోజు ఖమ్మం లోని మంచి కంటి భవన్ లో నిర్వాహకులు అందజేశారు . సాహిత్యం పై మక్కువతో తెలుగు ఉపాధ్యాయులు నాగమోహన్ యెలిశాల గారి ప్రోత్సాహంతోపెన్ కౌంటర్ మరియు చైతన్య దీపాలు పుస్తకాల పై విద్యార్థినులు రాసిన సమీక్షలు పోటీలో ఉత్తమ స్థానంలో నిలిచి సమీక్షల సమాహారం పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్నాయి. విద్యార్థినులను పోటీ నిర్వాహకులు, మరిపెడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ రుజ్మాన్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఆవుల కేతమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆవుల కేతమ్మ ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పా లకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావుఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలకు వెళ్లే 'దారి'ద్ర్యం

* రెండు మండలాలు, నాలుగు తండాలకు చెందిన ప్రజలు
* సరైన రహదారి లేక మట్టి దారిలో గిరిజనులు నానా అవస్థలు



**పర్వతగిరి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం బురుగుమడ్ల నుండి చింతలకుంట తండా నెక్కొండ మండలం గొట్లకొండ పంచాయతీ మీదుగా మంగ్య తండా వరకు సరైన రహదారి లేక మట్టి దారిలో గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు. మట్టి రోడ్డు కావడం పట్టించుకునే వారు లేక గుంతలమయమైంది. స్థానిక నేతలకు అయినా అధికారులకైన మట్టి రోడ్డుపై దృష్టి పడలేదు. రెండు మండలాలు, నాలుగు తండాలకు చెందిన ప్రజలు నిత్యం ఇదేమట్టిదారి గుండా బురుగుమడ్ల రెడ్లవాడ మధ్య గిరిజనులు ప్రయాణిస్తుంటారు. వర్షాకాలంలో అయితే ఈ రోడ్డు పై ప్రయాణం నరకమే. మోకాలు లోతు గుంతలు అడుగు తీసి వేసేలోపే జర్రున జారేలా బురదతో తండాలకు వెళ్లే రోడ్లు నరకం చూపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికి బురదమయం కావడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. తండాలు గ్రామపంచాయతీలుగా మారినా సౌకర్యాల కల్పనపై పట్టింపు కరువైంది. చినుకు పడితే చిత్తడిగా మారే రోడ్లపైనే బయట ప్రాంతాలకు పొలాలకు జారుతూ పడుతూ వెళ్తున్నారు. గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాల మీదికొచ్చి నా అంబులెన్స్ సైతం రాలేని దుస్థితి, పిల్లలు చదువుకోవడానికి పక్క గ్రామాలకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఇదీ మూడు నియోజకవర్గాలకు మూలన ఉన్న గిరిజన తండాలకు వెళ్లే'దారి'ద్ర్యం.నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాద్ నియోజకవర్గాలకు మూలన ఉన్న తండాలను పట్టించుకునే ఎమ్మెల్యే లేడని ఓట్ల కోసం మాత్రమే వచ్చినప్పుడు కనిపించే నాయకులు గిరిజనుల సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారని స్థానికులు వాపోతున్నారు.

## సిపిఎం పార్టీ బలోపేతం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి



* గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ బలోపేతానికి కృషిచేయాలి
* పేదల పొట్ట కొట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు
* రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ఎండగడతాం
* సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గసభ్యురాలు ఇర్రి అహల్య

**బచ్చన్నపేట సెప్టెంబర్29(ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నాలుగవ శాఖ మహాసభల సందర్భంగా ఇర్రి అహల్య. జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం జరిగిన శాఖ మహాసభకు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రి అహల్య.పాల్గొని మాట్లాడుతూ. నిరంతరం ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేసే సిపిఎం పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల ప్రజల హక్కులను హరించి వేస్తుందని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పేదల పొట్టగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు విపరీతమైన లైంగిక దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు.ఈ మహాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి గాల్ రెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి,జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింలు, లక్ష్మణ్, తుడుం మధు, అనిత,తదితరులు పాల్గొన్నారు. కేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు బచ్చన్నపేట కార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వాలీబాల్ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం



**ఇనుగుర్తి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో ఆదివారం వాలీబాల్ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ యొక్క సమ్మేళనానికి ముఖ్య అతిథిగా భారత మాజీ వాలీబాల్ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ హాజరయ్యారు.ఏసిపి కందునూరి నాగయ్య అధ్యక్షతన అభినవ ద్రోణాచార్యుడు స్వర్గీయ కందునూరి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ కొమురయ్య జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులు మాట్లాడుతూ కొమురయ్య సేవలు మరువలేనివి,తను క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది.ఆ రోజుల్లో ఆరకొర సౌకర్యాలు నిధుల కొరత,శిక్షణకు కనీస మైదానాలు లేని ఆ రోజుల్లో వాలీబాల్ లో జాతీయ,అంతర్జాతీయ,క్రీడాకారులను అందించిన వ్యక్తి కొమరయ్య సార్.వాలీబాల్ తన జీవితంగా, ఊపిరిగా భావించిన వ్యక్తి.ఇప్పటి వరకు దాదాపుగా 50 మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను దేశానికి అందించిన అభినవ ద్రోణాచార్యుడు వాలీబాల్ కొమురయ్య.తుది శ్వాస వరకు వాలీబాల్ క్రీడాభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని క్రీడాకారులు తన జీవిత శైలిని స్మరించుకోవడం జరిగింది.రానున్న రోజుల్లో నేటి యువతకు కొమరయ్య సార్ ఆదర్శంగా తీసుకొని తను ఆశయాలను కొనసాగించాలని క్రీడాకారులు అన్నారు.అనంతరం వాలీబాల్ కోచ్ సట్ల బిక్షంను సన్మానం చేయడం జరిగింది.సాయంకాలం వాలీబాల్ షో మ్యాచ్‌లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ సట్ల బిక్షం,కన్నా సాంబయ్య,వద్దిరాజు పెద్ద వెంకన్న,వద్దిరాజు దేవేందర్,పిఇటి రాజేందర్,తాళ్లపల్లి సాంబయ్య,ఒరుగంటి రామస్వామి,కందునూరి వెంకన్న, ర వీంద్ర చారి,శ్రీనివాస్,వినయ్ బాబు,బొబ్బిలి వెంకన్న, బూర జంపయ్య,వేమన్ రెడ్డి,ఎస్ఎం హుస్సేన్,పరుపాటి రాజేందర్ రెడ్డి, కందునూరి వెంకన్న,పోతుల ఉప్పల్ రెడ్డి, శీలం రాజిరెడ్డి, బొబ్బిలి వెంకటరెడ్డి, ఒరుగంటి మురళి, పింగిలి సురేష్,ఆశోక్,లత, పద్మ,గీత,తమ్మడపల్లి కుమార్, ఇంతియాజ్,కావటి రవి,కూటికంటి కిరణ్ కుమార్, దుంపల నాగరాజు,ఎండి పాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

రాయపర్తి పరిరక్షణ కమిటీ

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల మండల కేంద్రానికి ప్రధాన త్రాగునీటి వనరుగా ఉన్న మంచినీళ్ళ చెరువు పరిరక్షణ ఉద్యమాలలో భాగంగా సోమవారం నిర్వహించ తలపెట్టిన ఛలో కలెక్టరేట్ గ్రామంలోని ఇంటికొకరు చొప్పున స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధుల బృందం కోరింది. ఆదివారం అంగడి మైదానంలో అఖిలపక్ష నేతలు, రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు, గ్రామంలోని అన్ని వర్గాల యువత, రైతులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ మంచినీళ్ల చెరువును శ్రీ సత్యానారాయణ స్వామి హేచరీస్ బారి నుండి కాపాడేందుకు చేపట్టిన ఉద్యమాలలో భాగంగా ఛలో కలెక్టరేట్ కు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాయపర్తిలోని ప్రజలంతా స్వచ్ఛందంగా సాగుతున్న మంచినీళ్ల చెరువు పరిరక్షణ మహోద్యమానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**తొర్రూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)** స్నేహితుని కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొమ్ము రామచందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయనతోపాటు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10 తరగతి చదివిన స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తలచారు.అనుకున్నదే తడవుగా స్నేహితులతో మాట్లాడి 20 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.సదరు మొత్తాన్ని భార్య రమ, కుమారులు శ్రీకాంత్, రాజుకు అందజేశారు. సహాయం చేసిన వారిలోదీకొండ శ్రీనివాస్, వెంకటరమణ, కృతి రెడ్డి, ఎద్దు కొమురెల్లి, సారయ్య, బాదం వెంకన్న, శ్రీనివాసచారి, సునీత, సంధ్యారాణి, కుమారస్వామి,వెంకటరెడ్డి,మేష్, ఐలయ్య, పద్మ,హేమలత.నవీన్.సంపత్,వెంకటేశ్వర్ల, రాజు, ఉమారాణి,కవిత, సోమనరసయ్య, రామ్మూర్తి, ప్రవీణ్, కొమ్ముఅరుణ, శ్రీలత,రమ ఉన్నారు.



- ఉమ్మడి లాలుతండ గ్రామ కాంగ్రెస్ పార్టీ 8 వార్డ్ అభ్యర్థిగా ప్రకటన
- దాదాపు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు

## ఎవరికి వారే ఏకగ్రీవాలు...!

సంబరాలు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):** మండలంలోని ఉమ్మడి లాలుతండ గ్రామ పంచాయతీలో గల ప్రస్తుత రాముతండ గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డ్ మాస్ కుంట తండా వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే బానోత్ నరేష్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు భూక్య మీ టు నాయక్ సమక్షంలో ప్రకటిస్తూ తండా వాసులు సంబరాలు చేసుకున్నారు.ఎన్నికలు రాకముందే అభ్యర్థుల ను ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య మీటు నాయక్ మాట్లాడుతూ దాదాపు ఏకగ్రీవంగా ఎన్నికయిన్నట్లేనని తెలిపారు.ఎవరైన ఇతర పార్టీల నుండి పోటి చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ నరేష్ నాయక్ గెలుపు ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం ఊకల్ గ్రామము బాలాజీ తండా గ్రామంలోమహబూబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, ఏమ్మెల్సీ లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు రాజరాజేశ్వరస్వామి దేవాలయం సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై టీస్ 24 టి 0651 బొలెరో వాహనం లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం, సుమారు 10, వేల రూపాయలు ఖరీదు చేసే బియ్యం .బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని మాలోత్ రాజేందర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థునులు మహిళ ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మ లను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగని ప్రపంచంలో ప్రతి దైవాన్ని పూలతో పూజిస్తే ఆ పూలనే పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగని ఈ పండుగ బొడ్డెమ్మతో మొదలై 9 రోజులు తీరొక్క రకంగా పసుపు ముద్దను గౌరమ్మగా కొలిచే ఘనతకు నిదర్శనం మన తెలంగాణ బతుకమ్మ పండుగని అయన అన్నారు.ఇలాంటి ఘనమైన బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అందరూ కలిసి మెలిసి ఆడుతూ తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలకు ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహదేవపూర్ మండల విద్యాధికారి డి.శంకరయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరాటమే ఊపిరిగా కొనసాగుదాం

**ఇనుగుర్తి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):** సామాజిక,రాజకీయ, ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడమే కమ్యూనిస్టులు లక్ష్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణిగంటి రాజన్న కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ సిపిఎం గ్రామ శాఖ మహాసభను గంజి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మొదలుకొని నేటి వరకు దేశంలో,రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల జీవన పరిస్థితుల్లో,స్థితిగతుల్లో ఎలాంటి మౌలిక మార్పులు జరగకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు అత్యంత విఫలమయ్యారని అన్నారు. దీంతో నిరుద్యోగం పెరిగి అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రధానంగా పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చి నిరుపేద గిరిజన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని అన్నారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, భూమిని లేని పేదలందరికీ రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.కార్మిక వర్గం ఐక్యతతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ శాఖనూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మార్తి నేని పాపారావు,రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి,నెల్లికుదురు మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిలక్ గౌడ్,మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,కవటి నరసయ్య, అల్లుగొండ సావిత్ర, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తో పాటు గ్రామ శాఖ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు

## 'హైడ్రా'తో భావితరాల భవిష్యత్తు

ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)

భావితరాల భవిష్యత్తు కోసమే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు, సామాజిక కార్యకర్త చింతకుంట్ల వెంకన్న అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హైడ్రా వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న భయంతోనే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. హైడ్రా చట్టంతో కొందరికి నష్టం కలిగిన ఎంతోమందికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ను తీసుకువచ్చి గొప్ప పని చేశారని, ఇది భావితరాలకు ఉపయోగపడుతుందన్నారు.



ఆక్రమణల వల్ల వర్షాలు, వరదలు వచ్చి వేలాది మంది నిరాశ్రయులు అవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం విజయవాడ నగరాలు జలమయం కావడం చూసామని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు రావద్దని ఉద్దేశంతో అడ్రస్ చట్టని ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. గతంలో పదేళ్లలో రాజకీయ అండదండతో కబ్జాలు చేసిన నాయకులు నేడు అమాయక ప్రజలను ముందు పెట్టి ప్రభుత్వంపై నిందలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు. ఇకనైనా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం మానుకొని భవిష్యత్తు తరాలకు మంచి చేయాలనే కాంక్షతో ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి సహకరించాలని హితువు పలికారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

నడిగూడెం ,సెప్టెంబర్ 29 ,ప్రజా జ్యోతి:

రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ



సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు.ఆదివారం మండలంలోని బృందావనపురం గ్రామంలో సిపిఎం గ్రామ మహాసభ బొడ్డు వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాసాని సోమయ్య జెండా ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మెదరమెట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులకి నష్టపరిహారం అందించాలని,కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నష్టపరచాలని చూస్తుందని అన్నారు.అనంతరం శాఖ కార్యదర్శిలుగా ముసుగు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపుల ముత్యాలు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ బొడ్డు వెంకటనారాయణ, తుమ్మల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ శ్రీను,జమ్మి అంజయ్య, చేపల నరసింహులు,కాసాని చిట్టీలు,బొడ్డు లక్ష్మీకాంతయ్య, తుమ్మల నాగార్జున్, బొడ్డు మహేష్, బొల్లి ప్రకాష్,బొడ్డు నగేష్, సాయి,కృష్ణ,వినోదు, మహేంద్ర,లోకేష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తం రెడ్డి మృతికి సంతాపం..



నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు భూత్కూరి వెంక రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ ఉపాధ్యక్షులు దున్న శ్రీను నలిని రెడ్డి నీలిమ గాంధీ బిక్షపతి శెట్టి సతీష్ మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ శ్రీరామ్ విజయ్ వంశీ దినేష్ పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాప వ్యక్తం చేశారు.

## అమూల్ డైరీ పార్లర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు

భువనగిరి,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని 29వ వార్డు ఇస్లాంపూర మసీద్ ముందు,ఎండీ బర్కత్ అలీ కి చెందిన అమూల్ డైరీ పార్లర్ డిస్ట్రిబ్యూషన్ షిప్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వ్యాపారంలో లాభాలు చూడకుండా ప్రజలకు నాణ్యమైన వస్తువులు శుచి శుభ్రత తో అందించాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరు వ్యాపారం లో రానించాలని వారికి ప్రభుత్వం మరియు భువనగిరి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డా,లియాకత్ అలీ,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండీ హరూన్ షరీఫ్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్,29వ వార్డు మైనారిటీ నాయకులు ఎండీ ఆసిఫ్,ఎండీ రాషెద్, ఎండీ ఆమెర్,ఎండీ ఆరిఫ్,ఎండీ ఆఫ్వాన్,ఎండీ అర్సలాన్ ఎండీ అద్నాన్,అయాన్ సైఫ్ షకీల్, అరీష తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

– సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి పాండు..

అడ్డగూడూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు డి రేపాక గ్రామ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా శీలం శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఈ శాఖ మహసభ కి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపియం జిల్లా కార్యదర్శి దాసరి పాండు తెలియజేశారు దాసరి పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని చెప్పి ఇప్పుడు కొంతమేరకే చేసి కనీసం పూర్తిస్థాయిలో చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు అదేవిధంగా పంట సహాయాన్ని అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతుందని పండించిన పంటలు కోతలకు వస్తున్నాయి తప్ప సహాయాన్ని అందించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అదేవిధంగా సిపియం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల విషయంలో కూడా పూర్తిగా అలసత్వం వహిస్తూ ఇప్పటివరకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు తక్షణమే పెన్షన్లు విడుదల చేసి



పూర్తిస్థాయిలో అందరికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,చిత్తలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు..

## ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆలేరు, సెప్టెంబరు 29 (ప్రజాజ్యోతి):

దేశానికి స్వాతంత్రం రాకముందే కార్మికుల సమస్యల



పరిష్కారం కోసం ఐఎన్టీయూసీ ఏర్పడిందని, కార్మికుల సమస్యలను ఐఎన్టీయూసీ తేనే పరిష్కారం అవుతాయని ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడిగా ఆలేటి అనిల్ కుమార్ నియామకం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ తో ఆలేటి అనిల్ కుమార్ కల్సి జనగాం ఉపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనగాం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి నాయకత్వంలో దేశంలో అనేక కార్మిక చట్టాలు, ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో ఐఎన్టీయూసీ తిరుగులేని జెండాగా ఎదిగిందని, కార్మికులంతా ఐఎన్టియుసి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిటీ పోరల్ల సతీష్, నాయకులు మన్నే సంతోష్, మైల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## చైర్మన్ ను అవమానపరిచిన అధికారులను సస్పెండ్ చేయాలి

మోత్కూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ఎస్సి, ఎస్టీల



హక్కుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన కమిషన్ చైర్మన్ హై కోర్ట్ జార్జ్ ర్యాంక్ కలిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మెదక్ జిల్లాలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడాన్ని మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, అత్యున్నతమైన ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ నే అవమాన పరుచడం అంటే రాష్ట్రంలో ఎస్సి ఎస్టీల హక్కులను అధికారుల రూపంలో ఈ స్థాయిలో ఈరకంగా కాలరాస్తుండడం చూస్తుంటే కింది స్థాయిలో బౌషత్ లో ఎస్సి ఎస్టీల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని చైర్మన్ ని అవమాన పరిచిన అధికారులను వేంటనే సస్పెండ్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కూరెళ్ల వీరపెద్దులు, జిట్ట సోమయ్య, గడ్డం నర్సయ్య, కూరెళ్ల రమేష్, కూరెళ్ల నర్సింహా, పల్లె నవీన్, కూరెళ్ల చెంద్ర శేఖర్,గుగ్గిళ్ల క్రిష్ణ, చెడిపెల్లి నరేష్,,తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల విద్యార్థినులకు కరాటే లో బంగారు పతకాలు

కోదాడ టౌన్ సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)

కోదాడ లో ని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థినులకు కరాటే లో బంగారు పతకాలు సాధించినట్టు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ




తెలిపారు.సుమన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో నిర్వహించిన 22 వ జాతీయ కరాటే – కుంగ్ – ఫూ ఛాంపియన్షిప్ పోటీలో డిప్లొమా రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎస్. సింధు, జి. సంధ్య, కె. అఖిల బంగారు పతకాలు సాధించినట్టు తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కరాటే శిక్షకురాలు మాధవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న మిర్యాలగూడ లయన్స్ క్లబ్ ఆఫ్ చైతన్య జనసేన దివ్యాంగ క్లబ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,( ప్రజాజ్యోతి ):

ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి అందించే ఉత్తమ సేవా అవార్డును లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేన దివ్యాంగ క్లబ్బుకు దక్కిందని అధ్యక్ష కార్యదర్శులు కోలా సైదులు ముదిరాజ్, సింగ్ రాంబాబు లు ఆదివారం తెలిపారు. ఖమ్మం జిల్లా పాల్వంచ లోని జగదాంబ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్



320ఈ కార్యక్రమంలో అవార్డుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. గత సంవత్సరం కాలంగా మిర్యాలగూడ క్లబ్ ఆధ్వర్యంలో అభాగ్యులకు అన్నం పెట్టే కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ప్రతి సందర్భంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని మిర్యాలగూడ లయన్స్ క్లబ్ కు అవార్డులు దక్కాయి అని తెలిపారు.ఈ సందర్భంగా కోలా సైదులు, సింగు రాంబాబు లను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయి లయన్స్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు

ఐఎన్టీయూసీ తోనే కార్మికుల సమస్యల పరిష్కారం

## మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి




గుండాల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే మహాత్మ సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్మాణ కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశం పాల్గొని మాట్లాడుతు బడుగు బలహీన అనగారిగా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తుల ఆశయాలను భావితరాలకు తెలియపరచాలని అన్నారు రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రంలో సమావేశంలో అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని నిర్మాణ కమిటీ బాధ్యతలను తీసుకున్నారు ఇందులో నిర్మాణ కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరి గౌడ్ తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి ఎండి.షర్ఫుద్దీన్, సూదగాని రామచంద్రయ్య గౌడ్,చిందం ప్రకాష్, నల్ల సుభాష్ చంద్ర,మల్లికార్జున్, దేవుని బోయిన లింగయ్య, పొడిచేటి వెంకన్న, మధ్యపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ,ఆవుల సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపాక రవీందర్ కు అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు

తుంగతుర్తి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్ అక్షర ఫౌండేషన్





రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కాల ప్రధానోత్సవం 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. కాగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ... నా కృషిని, పనితీరును, ప్రతి పని గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసిన అక్షరా ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయునికి ఎంపికైన రవీందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ తో పాటు సహచర ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పేదింటి బిడ్డ సెలెక్ట్

అడ్డగూడూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి )

అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామనికి చెందిన సంగు నర్సమ్మ యాదగిరి కుమారుడు సంగు మహేష్ యాదవ్ సెప్టెంబర్ 21 నాడు వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలలో సెలెక్ట్ కావడం జరిగిందని చిన్నప్పటినుండి చదువులో చురుగ్గా ఉండి టెన్త్ ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత కుటుంబ ఆర్థిక ఇబ్బందుల తో చదువు మానేసి హైదరాబాద్ నగరానికి వెళ్లి పెయింటర్ కార్మికుని గా పని చేసుకుంటూ డిగ్రీ మరియు బీఈడీ పూర్తి చేసి ప్రైవేటు కాలేజీలలో టీచింగ్ మరియు ట్యూషన్ చెప్పుకుంటూ ఉద్యోగానికి ప్రిపేర్ అయి అనేక ఉద్యోగాలు మిస్ అయిన పట్టు వదలకుండా చదువుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా సంగు మహేష్ యాదవ్ సెలెక్ట్ కావడం జరిగింది. పెయింటర్ గా పని చేసుకుంటూ కుటుంబం భారం మరియు ఆర్థిక ఇబ్బంది తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించిడం పట్ల తన బాల్య మిత్రుడు అడ్డగూడూర్ బిజెపి మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆనందం వ్యక్తం చేశాడు జానకిపురం గ్రామ ప్రజలు యువజన సంఘ నాయకులు మహేష్ కు అభినందనలు తెలియజేశారు.



## సిపిఎం చిలుకూరు మండలం 8వ జిల్లా మహాసభలు

చిలుకూరు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండపురం గ్రామంలో ఆదివారం మండల కమిటీ సమావేశం నాగేటి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాసభల కరపత్రాలు విడుదల చేయబడ్డాయి. మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ, అక్టోబర్ 10న మాదవగూడెం లో జరిగే సిపియం



8వమండలం సభ జరుగుతుంది కనుక మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా "ఉద్యమంల పోరాటం సారథి" అని పేర్కొన్నారు. చిలుకూరు మండలంలో రైతు, కార్మిక, సామాజిక కార్యక్రమాల కోసం సాగర్ నీటిని పొందడానికి అనేక ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేదరమేట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జె. నర్సింహరావు, సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, బత్తిని వెంకటయ్య, బుడెగం రామారావు, వీరస్వామి, కిరణ్, లింగ మల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పితృవియోగం

సంతాపం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని

కోదాడ టౌన్ సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం మృతి చెందటం పట్ల సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు హైదరాబాదులోని వారి నివాసంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వృద్ధాప్యంలో కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందటం బాధాకరమని వారన్నారు. వారి వెంట రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ తదితరులు సంతాప వ్యక్తం చేశారు.



## మహిళలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న మహిళలకు బీఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటు ందని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంపిణీ చేసేవరకు, ఎప్పటికీ అప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల డంలో ముందుంటామని రాజంపేట సొసైటీ ఉపాధ్యక్షులు ఆంధ్యాల రమేష్, ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు బతకమ్మ చీరలు పంపిణీ విషయంలో ఆరోపించారు. గత ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించు కుని మహిళలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేసేది అని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు చీరలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి మహిళలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే వున్నాయని ఆయన తెలిపారు.

## రైతు కల్లాలు మర్చిపోయిన ఎమ్మెల్యే రమణారెడ్డి

* గ్రామాల్లో రైతు కల్లాలు లేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ రాజంపేట మండల పరిధిలోని ఆరు గ్రామాల రైతులకు గతంలో హామీ ఇచ్చి మర్చిపోయిన కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గంలో రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో రైతులతో మాట్లాడి గ్రామాలలో రైతు కల్లాలనిర్మాణం కు కృషి చేస్తానని సభలు నిర్వహించి రైతులకు హామీ ఇచ్చారు. వరి పంటను ఆరబెట్టుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, రహదారులపై ఆరపెట్టుకుంటూ ఇబ్బందులకు గురి కాకుండా ప్రతి గ్రామంలో రైతు కల్లాలు నిర్మిస్తానని తెలిపి నేటికీ నాలుగుఐదు నెలలు గడుస్తున్న జాడ లేని ఎమ్మెల్యే, వర్షాకాలం వరి కోతలు రావడంతో కల్లాలు లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీకి ఆత్మీయ సన్మానం




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** టీయూడబ్ల్యూజే - ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీని ఆదివారం సిద్దిపేటలో జిల్లా జర్నలిస్టు సంఘం నేతలు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నందిని సిధారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రసమయి బాల కిషన్, దేవిశ్రీ ప్రసాద్ , జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు కె. రంగాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, రంగధాం పల్లి శ్రీనివాస్, సాజిద్, రమేష్, మల్లారెడ్డి, అమీర్ లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**రాయపోల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:** దౌల్తాబాద్ మండలం ముబారసుపూర్ గ్రామంలో కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి ముబారసుపూర్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి సూరంపల్లి గ్రామం నుండి వడ్డేపల్లి కి వెళ్తున్న క్రమంలో ముబారస్పూర్ గ్రామ శివారులో కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ భాను, పైలట్ జనార్ధన్ అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఎమర్జెన్సీ మెడికల్ అత్యవసర సమయంలో108 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, కోఆర్డినేటర్ అఫ్రోజ్ తెలిపారు.

# సర్పంచ్ లేరు అధికారులు పట్టించుకోరు

*గ్రామాల్లో పెరుగుతున్న సమస్యలు



**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా మురికి, ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు ఎక్కడికక్కడ పారిశుద్ధ్యం లోపిస్తుంది. సర్పంచులు లేరు అధికారులు పట్టించుకోరు మా గోడు వినేది ఎవరనీ ప్రజలు వాపోతున్నారు. చిన్నపాటి వర్షం పడితే మురుగునీరు అంత రోడ్లపై పారుతుంది. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అన్న ఓ సినీ కవి అక్షరాలు సత్యం చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 9 నెలలు గడిచిపోవడంతో గ్రామాల్లో పాలన గాడి తప్పింది. ప్రత్యేక అధికారులు పాలనతో గ్రామాలు మురికి కుప్పలు దర్శనమిస్తున్నాయి. వర్షాకాలం కావడంతో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి ఎక్కడ వేసిన చెత్త చెదారం అక్కడే దర్శనమిస్తుంది. దీంతోవిష జ్వరాలు సైరవిహారం చేస్తున్నాయి. గ్రామాల్లో అధికారులు అజమాయిషికొరవడింది. గ్రామాల్లో ప్రతి శుక్రవారం ప్రభుత్వపరంగా డ్రైడేఫ్రైడే కార్యక్రమంలో మండలంలోని నిర్వహిస్తున్న.కూడా ఈ కార్యక్రమాన్ని అధికారులు ఎక్కడ నిర్వహిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారులుగా అదనపు గ్రామపంచాయతీలకు ప్రత్యేక బాధ్యతలు చేపడుతున్న అధికారులు అటు వారు పనిచేస్తున్న శాఖకు న్యాయం చేయలేక ఇటు ప్రత్యేక అదనపుగా బాధ్యతలు చేపడుతున్న ప్రత్యేక అధికారి పదవికి న్యాయం చేయలేక జోడేడ్ల బండి నడపలేక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## మెడికవర్ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్



*రన్‌ను ప్రారంభించిన సీనియర్ వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆదివారం మెడికవర్ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ 2కె రన్ ను నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా లో వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ లు జండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ గాంధీచౌక్, బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రికి చేరుకుంది. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు సందీప్ రావు, రవి కిరణ్ లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో, వృద్ధులలోనే కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతోందన్నారు. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణమౌతున్నాయన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలని, ముఖ్యంగా జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. రెగ్యులర్ వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం కూడా గుండె జబ్బులకు ప్రధాన కారణమన్నారు. వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతిరోజూ చేయడం వల్ల గుండెను బలపరుస్తుందని, శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుందని తద్వారా ఊబకాయం, రక్తపోటు, కొలెస్ట్రాల్ను నియంత్రిస్తుందన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యాఆహారం చాలా ముఖ్యమని, జంక్ ఫుడ్, చక్కెర, అధిక కేలరీల ఆహారాన్ని నివారించాలన్నారు. వీటికి బదులుగా మీ ఆహారంలో బాదం, వాల్నట్స్, అవకాడో, క్యారెట్ వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా గుండె సిరలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయన్నారు. ఎక్కువ సేపు మెలకువగా ఉండడం, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుందని అటువంటి పరిస్థితిలో తగినంత నిద్ర (7-8 గంటలు) తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయాలన్నారు. ఇది శరీరం ఒత్తిడి స్థాయిని తగ్గిస్తుందని, ఇది గుండెకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పోషకాహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. సంవత్సరానికి ఒక్కసారి అయిన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ 2కె రన్ లో ఆసుపత్రి ఇంచార్జి స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, మేనేజర్ సాయి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు అమేఘం

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**ప్రజా జ్యోతి నిజామాబాద్ బ్యూరో :** సమాజంలో గురువులంటేనే ప్రత్యేక స్థానం ఉందనీ, ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమేఘమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూ జోత్సవంలో భాగంగాఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుల హెల్త్ కార్డు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల వల్లనే విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తున్నారని, ఉపాధ్యాయులు లేని సమాజం ఊహించలేమని అన్నారు. ఉపాధ్యాయుడు కొవ్వొత్తిల కరిగిపోతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాడని, విద్యార్థి ఎదుగుతుంటే చూసి మురిసిపోతాడని అన్నారు. అందుకే సమాజంలో ఉపాధ్యాయులకు వారికంటూ ప్రత్యేక స్థానం ఉందన్నారు.అర్బన్ ఎమ్మెల్యే ధన్యవాదములు ధన్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు గురువులపైనే ఆధారపడి ఉందన్నారు. జాతీయతా భావం పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.విద్యార్థులు శ్రద్ధతో చదవాలన్నారు. అనంతరం వివిధ ప్రవేట్ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఈఓ దుర్గా ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, ప్రతినిధులు యాదగిరి శేఖర్ రావు, రాఘవేంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్, కార్యదర్శి అరుణ్, మధు, నరసింహారావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణ అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్‌ను స్టేజ్ పై నుండి కిందికి తోయడం సరైనది కాదు



* గౌడ సంఘం మోకు దెబ్బ జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి అందిపూర్ రాజు గౌడ్

**రాయపోల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:** ప్రజలు ఓట్లతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తే సహించే ప్రసక్తి లేదని మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు. రాష్ట్ర అధికార ప్రతినిధి అందిపూర్ రాజు గౌడ్ విమర్శించారు. దుబ్బాకలో జరిగిన ప్రోటోకాల్ విస్మరణ పై శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ ప్రభుత్వం ఉన్న కచ్చితంగా వారికి ప్రోటోకాల్ అధికారులు. అధికార పార్టీ ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాల్సిందేనని వారు స్పష్టం చేశారు. అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు చేస్తే ప్రజల స్వేచ్ఛను హరించి వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. అధికారులు పోలీసులు సైతం కాంగ్రెస్ నాయకులకు టిఆర్ఎస్ నాయకులపై జున్ను ప్రదర్శించారని పట్టణ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్ ను స్టేజి మీద నుండి తోసేసారని గౌడ సంఘం మోకు దెబ్బ మాజీ అధ్యక్షులు అందిపూర్ రాజు గౌడ్ తీవ్రంగా ఖండించారు శాంతియుతంగా దుబ్బాక నియోజకవర్గం లో అధికారులు ఫోటో కాల్ ఉల్లంఘన మూలంగా ఉద్రిక్తక్కలకు కర్రమవుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొంతమంది అధికారులు కొమ్ముకాస్తున్నారని వారు పద్ధతి మార్చుకోవాలన్నారు దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ సభలు సమావేశాలు ఉంటే ఏర్పాటు చేసుకొని ఎవరినైనా పిలుచుకోవచ్చు అని పేర్కొన్నారు. కవింపు రెచ్చగొట్టి ఫోటో కాల్ ఇవ్వాలని ముందుకు తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. ఓడుతూ గెలిచిన అభ్యర్థులను కాదని. ఓటుతో ఓడిపోయిన అభ్యర్థిని స్టేజి మీదకి పిలిచి ఇతరులను అవమానించిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు అన్నారు ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గం లో అధికారులు నాయకులు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని మోకు దెబ్బ జిల్లా మాజీ అధ్యక్షులు అధికార ప్రతినిధి హామీదిపూర్ రాజు గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మోగుదెబ్బ నాయకులు మాదాస్ నవీన్ గౌడ్ బాలాజ్ గౌడ్ స్వామి గౌడ్ మురళి గౌడ్ యాదగిరి గౌడ్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**జగదేవపూర్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి):**జగదేవపూర్ గ్రామానికి చెందిన యువకుడు నందకిషోర్ చారి అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న తన 1999-2000 బ్యాచ్ కి చెందిన పదవతరగతి స్నేహితులు ఆదివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించి తలా కొంత నగదు జమ చేసుకొని సుమారుగా రూ. 54,000 వేల రూపాయిల నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఇమ్మడి జహంగీర్, మిట్టపల్లి వెంకటేష్, బత్తిని చంద్రశేఖర్, తాటిపాముల మహేష్,విష్ణువర్ధన్, బింగి నర్సింలు, ఇట్టిరెడ్డి శ్రీధర్, వందేమాతరం భీమరి నర్సింలు, నగేష్, రమేష్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

**ప్రజా జ్యోతి నిజామాబాద్ బ్యూరో:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 వరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న సేవా మహాయజ్ఞంలో భాగంగా ఆదివారం 51వ డివిజన్ బురుడు గల్లి మేదరి సంఘం వద్ద బీజేపీ ఖిల్లా రామ్ మందిర్ మండల ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయ కునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవా మహాజ్ఞానం కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ మరియు దుపట్ల పంపిణి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండలం అధ్యక్షులు పుట్ట వీరేందర్, 51 వ డివిజన్ నాయకులు శ్రీనివాస్, రామడుగు భగత్, పోలీస్ శ్రీనివాస్, ఇందూరు నరేష్, కిట్టు, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ,నాయకులు కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల కలయిక



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యాసంవత్సరంలో పదవతరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మెళనం ఆదివారం సిద్దిపేట పట్టణంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మెళనంలో భాగంగా అనాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ స్నేహబంధాన్ని నెమరువెసుకున్నారు. దీంతో పాటుగా ఒకరి సుఖ సంతోషాలు మరోకరితో పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబు ద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు

* యావత్ రాష్ట్రంలో హైడ్రా ను స్వాగతిస్తున్నారు
* హైదారాబాద్ లోని మూసీ, లెక్ సిటి
* డెవలప్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం
* మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు అన్నారు హైదారాబాద్ తెలంగాణ కి గుండె కాయ అని హైదారాబాద్ లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తున్నము అన్నారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో వర్షాలు వస్తే హైదారాబాద్ లో నాళాలు మునిగి ప్రజలు కష్టాలు పడ్డారు అన్నారు.హైదారాబాద్ లోని మూసి, లెక్ సిటి డెవలప్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.మూసి బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం,అని సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇచ్చి ఆదుకుంటాం అన్నారు.యావత్ రాష్ట్రంలో హైడ్రా ను స్వాగతిస్తున్నారుఅన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమా మ్, నాయకులు బొమ్మల యాదగిరి, దరపల్లి చంద్రం, తదితరులు పాల్గొన్నారు

## గురువును సన్మానించిన పూర్వ విద్యార్థులు



**అల్లాదుర్గం సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి )** అల్లాదుర్గం.. అల్లాదుర్గం ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన ధనుంజయను మండల పరిధిలోని చిల్వర్, మందాపూర్,గ్రామల పూర్వ విద్యార్థులు ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఇదివరకు అల్లాదుర్గం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ధనుంజయ గౌడ్ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఎంఈఓ గా నియమించడంతో చిన్ననాటి నుండి గురువుగా విద్యాబుద్ధులు నేర్పిన ఆయనను చిల్వర్, మందాపూర్ గ్రామాల పూర్వ విద్యార్థులు సత్కరించారు ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్, రాజా గౌడ్,సాయిబాబా, భూమిరెడ్డి, అలీముద్దీన్ తదితరులు ఉన్నారు.

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలో ని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు భక్తులకు ఆలయ పూజారి శివప్ప రాజేష్ శర్మ తీర్థప్రసాదాలు అందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు

## విశ్వ హిందూ పరిషత్ పెద్ద శంకరం పేట ప్రఖండ మరియు ఖండ సమితి....




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** హిందువుల పుణ్య క్షేత్రం అయిన కలియుగ వెంకటేశ్వర స్వామి తిరుపతి లో స్వామి వారికి నివేదించే తిరుపతి లడ్డు ను అపవిత్రం చేసిన విధానం ను విశ్వహిందూ పరిషత్ పెద్ద శంకరం పేట తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రఖండ అధ్యక్షులు కన్నయ్య గారి శివ శంకర్ ఖండ సమితి అధ్యక్షులు కాజిపల్లి సంతోష్ కుమార్ అన్నారు... ప్రసాదం లో ఆవుకొవ్వు, చేప నూనె లు వాడటం దురదృష్టం అని క్షమించరాని నేరం అని అన్నారు... ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా సనాతన హిందూ బోర్డు హిందువులకు అనివార్యమని, వారు స్పందన అభి నందనీయం, హర్ష నీయం అని కొనియాడారు... ముఖ్య మంత్రి చంద్ర బాబు గారి దేవాలయాల్లో అన్యమతస్తుల తొలగింపు నిర్ణయం కూడా స్వాగతిస్తున్నామని అన్నారు... అందుకు పోరాడేందుకు విశ్వ హిందూ పరిషత్ సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు... కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శివశంకర్, కాకి పల్లి సంతోష్ కుమార్ , సురేష్, వంశీ, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ఇటీవలే అనారోగ్యం బారిన పడి మృతి చెందిన కుటుంబాలను ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు సొంత లక్ష్మారెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రా మంలో అనారోగ్యంతో ధోడ్లే ఆనంతప్ప కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.అనంతరం అదే గ్రామంలో ఇటీవలే మరణించిన బుమమ్మ మరియు బుజంగం ల కుటుంబాలను పరామర్శించారు. అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ముత్యం గారి సంతోష్, ఆంజనేయులు, రవీందర్, సోమ నర్సింలు తదితరులు ఉన్నారు.

## పిఆర్టియు సంఘానికి ఎస్జిటి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలు

* ఎస్జీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
* ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి
* జిల్లా అధ్యక్షులు గా సుంకరి కృష్ణ
* ప్రధాన కార్యదర్శి గా సామ్యా నాయక్ ఎన్నిక



**మెదక్ (ప్రజాజ్యోతి )** పిఆర్టియు సంఘానికి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలని ఉపాధ్యాయ ఎమ్మెల్సి కూర రఘోత్తం రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్లో జరిగిన మెదక్ జిల్లా పిఆర్టియు సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాఘోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ..
ఎస్జీటీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పిఆర్ టియు సంఘానికి పట్టుకొమ్మలైన ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ఎప్పుడు ముందుంటుందని శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి తెలిపారు. అర్హత గల ఎస్జిటిలకు పిఎస్ హెచ్ ఎం, స్కూల్ అసిస్టెంట్ తెలుగు హిందీ మరియు పిడిలుగా ప్రమోషన్లు ఇప్పించుటకు పిఆర్టియు కృషి చేస్తుందని తెలిపారు. బిఈడి అర్హత కలిగిన ఎస్జిటి సోదరులకు కూడా మిగిలిపోయిన 5400 టి.ఎస్. హెచ్ఎం పోస్టుల్లో భర్తీ అయ్యే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలిపారు. రాబోయే పిఆర్సి లో ఎస్జిటిలకు స్కూల్ అసిస్టెంట్ల మధ్య అంతరాన్ని తగ్గించే విధంగా ఉండబోతుందని తెలియజేశారు. అన్ని సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన వారందరూ ఎస్జీటీ ఉపాధ్యాయులేనని ఆ విషయాన్ని ఎస్జీటీ సోదరులు గుర్తుంచుకోవాలని కోరారు.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ 317 ఉపాధ్యాయుల సమస్యకు త్వరలో పరిష్కారం కానున్నదని, మరియు ఉద్యోగ ఉపాధ్యాయుల హెల్త్ కార్డు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీసు సాధించి ప్రభుత్వ డైట్ కళాశాలలో ఖాళీలను భర్తీ చేయడం మరియు డిప్యూటీ ఈ వో పోస్టులు భర్తీ చేయడానికి కృషి చేస్తుందని మరియు ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్లు నియమించే ప్రక్రియ ప్రభుత్వం చొరవ చూపడంలో వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జీవో నెంబర్ 25 ను సవరించి ఉపాధ్యాయులకు కలుగుతున్న నష్టాన్ని నివారించాలని విద్యాశాఖ అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు మాట్లాడుతూ, ఎన్నో ఎన్నో జీ వో లను సాధించిన పిఆర్ టియు టి ఎస్ సంఘమని, సభ్యత్వంలో ,మెదక్ జిల్లా మంచి స్థానంలో ఉందని రాష్ట్రంలోనే పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ పనితీరు చెప్పుకోదగ్గదని ఆయన అన్నారు. అనంతరం మెదక్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ఎన్నికలు జరగగా జిల్లా అధ్యక్షుడిగా సుంకరి కృష్ణ 22 ఓట్లతో గెలుపొందారు.అలాగే జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శిగా. యం సామ్యా నాయక్ విజయం సాధించారు.

## చెక్కులు వచ్చిన పంపిణీ చేయకపోవడంలో అంతర్యం ఏమిటి

* పోతంశెట్టిపల్లి కమాన్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే
* ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి )** కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరై నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో అంతర్యం ఏమిటని నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నాడు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పొతంశెట్టిపల్లి చౌరస్తా కమాన్ వద్ద మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారి గుంతలు పడి నీటితో నిండి ఉండడంతో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు గురవుతు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆర్ అండ్ బి శాఖ ఈఈ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే రంగంపేటలో పాడెపు నారాయణ కుమారుడు నిఖిల్ దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నారాయణ దంపతులను కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, బాగా రెడ్డి, నాయకులు ముత్యం గారి సంతోష్,సత్యం గౌడ్, మాజీ సర్పంచులు నెల్లి కిష్టయ్య, యాదగిరి, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఆజాం, సాయిని రాజేష్, సిద్ధి రాములు, సోమ నర్సింలు, పులబోయిన మల్లేష్,తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యే తక్షణ స్పందన



**—హైమాస్ట్ లైట్లు, సింటెక్స్ ట్యాంకులు, ఫ్యాన్లు, ట్యూబుల ఏర్పాటు**

**నారాయణఖేడ్, నేడున్యూస్:** నారాయణఖేడ్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర బీసీ గురుకులాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు సమస్యలు బయల్పడ్డాయి. విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న ఆయా సమస్యలు వివరించడంతోపాటు, ఎమ్మెల్యే సైతం కొన్ని సమస్యలను గుర్తించి పరిష్కారానికి తక్షణం స్పందించారు. గురుకులం గ్రౌండ్‌లో హైమాస్ట్లు లేకపోవడంతో రాత్రి వేళ చీకటివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, విషకీటకాలు వచ్చే ప్రమాదం ఉందని తెలపడంతో రాత్రికి రాత్రి హైమాస్ట్ లైట్లను ఫిటింగ్ చేయించారు. డైనింగ్ హాల్‌లో అత్యవసరంగా 4 ఫ్యాన్లు, 8 ట్యూబులను ఏర్పాటు చేయించారు. చెడిపోయిన 80 ఫ్యాన్లను, ట్యూబులను అతి త్వరలో మరమ్మతులు చేయించి ఫిటింగ్ చేయించేలా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌కు ఆదేశించారు. విద్యార్థులు కనీస అవసరాలకు నీటిని వాడుకొనేందుకు ఇబ్బందులు పడుతుండడంతో 2వేల లీటర్ల సామర్థ్యం గల రెండు సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయించారు. చెడిపోయి వృధాగా పడేసిన ఆర్వో వాటర్ ప్లాంటును అతి త్వరలో మరమ్మతులు పూర్తి చేయించి దసరా సెలవులు పూర్తయి విద్యార్థులు వచ్చేలోపు అందుబాటులో తీసుకు వచ్చేలా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమస్యలను స్వయంగా పరిశీలించి తక్షణం స్పందించి పరిష్కరించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, కౌన్సిలర్లు పర్యవేక్షించి పూర్తి చేయించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొగుట సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రంలో ఈరోజు 1992-1993 బ్యాచ్ చెందిన తొగుట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయలు మాట్లాడుతూ గురు శిష్యుల అనుబంధం చిరస్మరణీయం అని దాదాపు 31 సంవత్సరాలనుండి వారిని గుర్తుపెట్టుకొని ఇలాంటి కార్యక్రమానికి ఆహ్వానం అందిచడం ఉపాధ్యాయ వృత్తికి గర్వకారణమని ప్రపంచంలో అన్ని రంగాల్లో వివిధ హోదాల్లో ఉండే పదవుల్లో కూడా ఎంతటి వారికి అయిన ఒక గురువు కావాలని అలాంటి వృత్తిలో ఉన్నందుకు సంతోషంగా ఉందని తమ దగ్గర విద్యబుద్దులు నేర్చుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి ఎంతటి చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు 1992-1993బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ తమ బాల్యాన్ని గుర్తు చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహితులు అందరు కలిసి ఏదయినా కష్టం వచ్చిన మేము అందరం ఉన్నాం అనే భరోసా కల్పిస్తూ ఒకరికి ఒకరం ఉన్నాం అనే అందరు ఇలాగే కలిసి ఉండాలని కోరారు ఇలాంటి కార్యక్రమాలు మళ్ళీ నిర్వహిస్తామని ఇంతటి హడావిడి జీవితంలో కూడా స్నేహం అనే బంధానికి విలువ ఇచ్చి కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ బీజేపీ డైరెక్షన్లో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి



**చిన్నకోడూర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్.డి.ఏ కూటమిలో విలీనం కావడానికి రేవంత్ రెడ్డి ఉవ్విళూరుతున్నాడని .ఈ సందర్భంగా మాజీ వైస్ యంపిపి కీసరి పాపయ్య, బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్.ఆదివారం కీసరి పాపయ్య, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రెడ్డి యదగిరీలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టడానికే రేవంత్ రెడ్డి హైడ్రా ఆటలాడుతున్నాడని మూసీ బాధితురాలు బుచ్చమ్మఆత్మహత్య చేసుకొనిచనిపోతే ఆమె మృతదేహాన్ని చూడడానికి గాంధీ హాస్పిటల్ కు పోయిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు, సబితరెడ్డిను హాస్పిటల్లోకి పోకుండా పోలీసులు అడ్డుపడడంరేవంత్ రెడ్డికుట్ర. మాటి మాటికి బిఆర్ఎస్ ను హరీష్ రావు ను రేవంత్ రెడ్డి విమర్శించడం చూస్తుంటే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీని పలుచన చేసి కాంగ్రేస్ ను ఖతం చేసి చంద్రబాబుఆధ్వర్యంలో బిజెపి పార్టీతో జత కట్టాలని రేవంత్ రెడ్డిచూస్తున్నాడు బిఆర్ఎస్ పార్టీ ప్రజా తెలంగాణ పోరాటం నుండి పుట్టిందని బిఆర్ఎస్ పార్టీని గాని కేసీఆర్, హరీష్ రావును ప్రజల గుండెల నుండి చేరపలేరని దారి వెంట పోతుంట్టే కాలుకు ముళ్ళు గుచ్చుకున్నట్లు మంచి కలలో చెడు కళ వచ్చినట్లు తెలంగాణ ప్రజలను మోసం చేసి రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని అన్నారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు పడిగె ప్రశాంత్, గుజ్జ రాజు, రావుల రాజు, పడిగె లింగంలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం.. అందజేత

**పాపన్నపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన భారాస కార్యకర్త మధునాలా నాగరాజు ఆదివారం ఉదయం మరణించారు.ఈవిషయం తెలుసుకున్న భారాస మెదక్ జిల్లా పార్టీ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.స్పందించి కార్యకర్తలచే రూ.5,000 ఆర్థిక సహాయం ఆదివారం వారి కుటుంబానికి అందజేశారు.ఇందులో భాగంగా భారాస మం డల యూత్ ప్రెసిడెంట్ కొత్తూరి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పోతాగౌడ్,వడ్ల మధుసుదన్ చారీ, సిద్దిరాంరెడ్డి,బాల్ రెడ్డి, మన్నేవెంకటేశం, గంగారాం, సంతోష్, శ్రీనివాస్, ప్రభు కుమార్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పాపన్నపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఆదివారం సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన కాదూరి విఠల్ శిరీష కు రూ.45,000, పుట్నాల శ్రీనివాస్ రూ.16,000, నసీమా బేగం రూ.14,000 కుర్తివాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులను వారి గ్రామంలో అందజేశారు.ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏగొండ,ఉపాధ్యక్షుడు నరేష్, నాయకులు నాగరాజు,శ్రీధర్,రాజేందర్,సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## అక్రమాలకు అడ్డు కట్టగా మారిన రాసులాబాద్



**కొమురవెల్లి, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి)** అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టగా మారిన రసులాబాద్ గ్రామపంచాయతీ సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రముఖ ప్రసిద్దిగాంచిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం కు అతి దగ్గరలో ఉన్న రసులాబాద్ గ్రామ పంచాయితీ శివారులోని 304,270 సర్వేనంబర్ లో అక్రమ కట్టడాల గురించి ఎటువంటి విధానపరమైన పర్మిషన్స్ లేకుండా తెలకపల్లి చంద్రశేఖర శర్మ తండ్రి నరసింహయ్య ప్రభుత్వ ఆదేశాలను బేకాతారు చేస్తూ అతడికి ఉన్న పలుకుబడి ఉపయోగించుకుంటూ అధికారులను మభ్యపెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అతనికి నచ్చిన రీతిలో ఇష్టానుసారంగా నిబంధనలను తుంగలో తొక్కుతూ గ్రామపంచాయతీ నుండి ఎటువంటి పర్మిషన్స్ లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సాయం



**తొగుట సెప్టెంబర్29( ప్రజా జ్యోతి):** చిన్ననాటి స్నేహితుడికి ఆర్థికంగా తోటి స్నేహితులు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన సిల్వరీ రమేష్ ఇటివల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గా యపడ్డారు. విషయం తెలుసుకున్న తన క్లాస్ మెంట్స్ పూర్వ విద్యార్థులు కలిసి ఆదివారం రమేష్ ను పరామర్శించారు. తల కొంత డబ్బులను జమ చేసి రూ. 10200 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అండగా ఉంటామని, మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో రవీందర్ నర్సింలు నర్సింహారెడ్డి గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

## నీలకంఠ సమాజం నూతన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటాం

**సద్దిపేట టౌను ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నీలకంఠ సమాజ భవనంలో తెలంగాణ నీలకంఠ సమాజం కార్యవర్గ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కడవెరుగు నరసింహులు, సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నీలకంఠ సమాజానికి మూడు ఎకరాల స్థలం కేటాయించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు.కార్యవర్గ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమాజ కార్యవర్గ సభ్యులే కాకుండా బయటి రాష్ట్రాల్లో ఉన్నవారు కూడా రావడం అభినందించదగిన విషయం అన్నారు..ఈ కార్యక్రమంలో నీలకంఠ సమాజం సభ్యులు లక్ష్మీరాజ్యం, యోగేశ్వర్, జనార్ధన్, సతీష్, రాజు పలువురు పాల్గొన్నారు.

## బస్టాండ్ కి బస్సులు వచ్చేలా చూడాలి

- ఎమ్మెల్యేకు విన్నవించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- బస్సులు వచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలి
- డిపో మేనేజర్, ఎంపీడీఓకు ఎమ్మెల్యే ఆదేశాలు

యాచారం, సెప్టెంబరు 29 (ప్రజాజ్యోతి): మాల్ బస్ స్టాండ్ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాల్ బస్టాండ్ విషయమై ఎమ్మెల్యేకు విన్నవించారు. మాల్ లో బస్టాండ్ కోసం కేటాయించిన



స్థలంలోకి బస్సులు రాకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలోని ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా దసరా లోపు బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే.. డిపో మేనేజర్, ఎంపీడీఓతో ఫోన్లో సంభాషించి బస్టాండ్ స్థలాన్ని పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహా, సీనియర్ నాయకులు లిక్కి జంగారెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, బాసాని బుచ్చిరెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## నేడు మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### వేడుకల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



యాచారం, సెప్టెంబరు 29 (ప్రజాజ్యోతి): నేడు మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని ఎంఈఓ పాండురంగారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సాయి శరణం గార్డెన్స్ లో మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సకాలంలో పాల్గొనాలని సూచించారు.

## హిప్పో క్యాంపస్ లో బతుకమ్మ సంబరాలు..!

నందిగామ, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):
బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలను నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారులో ఉన్న హిప్పో క్యాంపస్ లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రకృతి ద్వారా వచ్చే పూలను మహిళలు అత్యంత పవిత్రంగా పూజించి బతుకమ్మ ఆశీస్సులను పొందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ లు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతి వేడుకలో పాల్గొన్న సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి): భగత్ సింగ్ 117 జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రామకృష్ణ. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...12 సంవత్సరాల వయసులోనే దేశ స్వతంత్ర కోసం ఆలోచించినటువంటి మహా నీయుడు బ్రిటిష్



వాళ్లను గడగడలాడించిన దీరుడు భారతదేశానికి స్వాతంత్రమే నా ధ్యేయమని. తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పార్లమెంటుపై పొగ బాంబు విసిరిన గొప్ప స్వాతంత్ర ఉద్యమకారుడు బ్రిటిష్ జైల్లో. స్వాతంత్ర ఉద్యమకారులను అణచివేసే ధోరణిలో తిండి లేకుండా నరకయాతన చూపిస్తున్న బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా114 రోజులు జైల్లో ఉద్యమాన్ని నడిపి. జై ఖైదీలకు. న్యాయం చేసినటువంటి వీరుడు.గొప్ప వీరుని బాటలో యువత నడుచుకోవాలని ఎలాంటి చెడు అలవాట్లకు అట్రాక్టివ్ కాకుండా. భగత్ సింగ్ ఆశయ సాధనలో యువత ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కే శివకుమార్ అధ్యక్షతన జరిగింది... ఈ కార్యక్రమంలో.. కే వెంకటస్వామి దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి.. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కే సుధాకర్. రామస్వామి.మండల అధ్యక్షులు జె శ్రీనివాస్. మండలం దళిత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి ఎస్ కొండలయ్య ఏఐఎస్ఎఫ్. మండల కార్యదర్శి అధ్యక్షులు టీ నితీష్. తేజ. ఇజ్జత్ నగర్ కార్యదర్శి ఎం వెంకటేష్ ఏం అశోక్. జై తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ కళాబ్రహ్మ

## అరచేతిలో అద్భుత సూక్ష్మ కళాఖండాలు


నువ్వుల గింజపై వినాయకుడి చిత్రం

### సూక్ష్మంలో మోక్షం చూపుతున్న విశ్వకర్మ ముద్దుబిడ్డ

**వివిధ రంగాల్లో అత్యత్భుత ప్రతిభ కనబరుస్తున్న డా: ముంజంపల్లి విద్యాధర్ విశ్వకర్మ**

**అగ్గిపుల్ల సబ్బు బిళ్ళ కావేవి కళకు అనర్హం అన్నాడు ఒక ప్రముఖ కవి. మనం నిశితంగా పరిశీలిస్తే గాని కంటికి కనిపించని సూక్ష్మ వస్తువులు సైతం అతని చేతిలో అద్భుత సూక్ష్మ కళాఖండాలుగా రూపుదిద్దుకుంటాయి. అతనొక అణువు అతడి సృష్టి ఒక పరమాణువు, సుద్ద ముక్కలతో ప్రయోగాలు మొదలుపెట్టి తన పేరును లిమ్కా బుక్ వరల్డ్ రికార్డ్ లో పలుమార్లు నమోదు చేసుకున్న ప్రతిభాశాలి, బియ్యపు గింజ పై అక్షరాలు, నువ్వుల గింజపై చిత్రాలు ఇలా ఎన్నో రకరకాల కళా నైపుణ్యం కలిగిన కళాకారుడు,నమ్ముకున్న కళ బువ్వ పెట్టదని తెలిసిన ఆ కళ తో తన ప్రతిభకు పదును పెడుతూ ఎన్నో అత్యద్భుత సూక్ష్మ కళాఖండాలను సృష్టించి సూక్ష్మంలో మోక్షం చూపెడుతూ సూక్ష్మ కళా బ్రహ్మగా తన పేరుకు సార్ధకత చేకూర్చుకుంటున్నాడు ఈ సూక్ష్మకళాధరుడు డాక్టర్ ముంజంపల్లి.విద్యాధరా చారి (విశ్వకర్మ),**



డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ విశ్వకర్మ

**సూక్ష్మ కళలో అత్యద్భుత ప్రతిభ**

బియ్యపు గింజ పైన చిన్న చిన్న బొమ్మలు గీయడం,తల వెంట్రుకపై అక్షరాలు లిఖించడం,సూక్ష్మ దర్శినిలో చూస్తే తప్ప కనిపించని సూక్ష్మ రాతలు రాయడం లాంటి సునీశిత నైపుణ్యం కలిగిన వ్యక్తులు చాలామంది కనిపిస్తారు.ఏముంది కావలసినంత తీరిక కాస్తంత ఓపిక ఉంటే అదేం బ్రహ్మవిద్య కాదు అని సూక్ష్మంగా తేల్చిపడేసే విమర్శకులు కూడా చాలామంది కనిపిస్తారు. ఒక స్థాయి వరకు ఈ విమర్శ సమంజసమే అయినా సూది లాంటి సూక్ష్మ పరికరాలను తీసుకుని సుద్దముక్కలతో బియ్యపు గింజలతో వారాల తరబడి కుస్తీ పట్ట కలిగితే మామూలు వ్యక్తి కూడా ఓ చిన్నపాటి సూక్ష్మాద్భుతాన్ని తయారు చేయగలడేమో కానీ డా. ముంజంపల్లి విద్యాధర్ చారి (విశ్వకర్మ) అతని సూక్ష్మ ప్రతిభని చూశాక విమర్శకులు కూడా తమ అభిప్రాయాన్ని మార్చుకుంటారు. మనిషికి సాధ్యమేనా అనిపించేంతటి మరి చిన్న వస్తువులు రూపకల్పన చేయగల ఈ విద్యాధరుడి విద్యా కౌశల్యం చూసి ఆశ్చర్య పోవాలన్నా చాలా పెద్ద భూతద్దం అవసరం అవుతుందేమో.


సూది రంధ్రంలో దూర్చిన 20 దారాలు

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)
ప్రముఖ సూక్ష్మ కళాఖండాల నిపుణులు డా. ముంజంపల్లి విద్యాధర విశ్వకర్మ జన్మించింది తెలంగాణ రాష్ట్రంలోని


గురివింద గింజలో ఇమిడే చదరంగం


నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పరిధిలోని అంగడి కుర్మ పల్లి అనే మారుమూల గ్రామం. ముంజంపల్లి జంగమ్మ, సత్యనారాయణ విశ్వకర్మ అనే నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులకు విద్యాధర చారి మూడవ సంతానంగా జన్మించారు.చిన్ననాటి నుండి తన తండ్రి కులవృత్తి అయిన ఇత్తడి బిందెల తయారీలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ కొంతవరకు ఆ పనిలో తర్ఫీదు పొందాడు.ఈ క్రమంలోనే సూక్ష్మ కళల్లో ప్రతిభ చాటుతూ చిన్న చిన్న ఇనుప రాడ్డులతో రోకళ్ళ కారం మిషన్ తయారు చేశాడు.ఇది పనిచేయడం మరో విశేషం.చిన్న వయసులోనే తాను విద్యనభ్యసిస్తున్న మండల పరిషత్ పాఠశాల నమూనాను గాజు బాటిల్ లోపల రూపొందించడం, బాటిల్ లోపల నవారు మంచాన్ని తయారు చేయడం అతని ప్రతిభకు మచ్చుతునక.ఆరవ తరగతి నుండి తాను రూపొందించిన సైన్స్ మోడల్స్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చూపిస్తూ వాటి ప్రత్యేకతను చెపుతు పాఠాలు బోధించేవారు.ఇలా తన ప్రతిభకు పదును పెడుతూ ఆ దిశగా అడుగులు వేశాడు ముంజంపల్లి విద్యాధరచారి.

**అడ్డంకులు అధిగమించి అద్భుతాలు సృష్టించి**

విద్యాధర చారి పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసి స్వగ్రామం నుండి హైదరాబాద్ లోని సంతోషిమాత కాలనీకి చేరుకున్నాడు.ఐటిఐ లో చేరాడు. కనీసం ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడడంతో ఐటిఐ మధ్యలోనే ఆపేశాడు.ఇక తనకు మొదటి నుండి ఆసక్తి ఉన్న ఆభరణాల తయారీ పనిపై దృష్టి సారించి పట్టు సంపాదించాడు.ఆభరణాల తయారీపై మనసు నిమగ్నం చేసిన మనసంతా సూక్ష్మకళపై ఉండడంతో ఆ దిశగా అడుగులు వేస్తూ నూతన సూక్ష్మ కళాఖండాల రూపకల్పనకు అడుగులు వేశాడు విద్యాధర చారి.

**విద్యాధర్ విశ్వకర్మ చేతిలో ఆవిష్కృతమైన సూక్ష్మ కళాఖండాలు మచ్చుకు కొన్ని..**

తల వెంట్రుక ఎంత పరిమాణంలో ఉంటుందో మనందరికీ విధితమే, అలాంటి తల వెంట్రుకపై ఏపీజే అబ్దుల్ కలాం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని ఆంగ్ల అక్షరాలలో వ్రాసి నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు బహూకరించి ఆయన మన్ననలు అందుకున్నాడు. అక్షరాలను చూడాలంటే మైక్రోస్కోప్ కావాల్సిందే,నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ సైతం విద్యాధర్ విశ్వకర్మ ప్రతిభకు ఆశ్చర్యపోయారు.బియ్యపు గింజ పై 133 తెలుగు అక్షరాల జాతీయ గీతాన్ని వ్రాసి భళా సూక్ష్మ కళాధర అనిపించాడు,సూది రంధ్రంలో ఒక్క దారాన్ని దూర్చడానికి మనం ఎంతగానో కష్టపడవలసి


ప్రపంచంలోనే అతి చిన్న తాళం, తాళం చెవి

వస్తుంది.అలాంటిది 5వ నెంబరు సూది రంధ్రంలో ఏకంగా 20 దారాలు దూర్చి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నాడు.

గాంధీ జయంతిని పురస్కరించుకొని గుండుసూది పై అతి చిన్న స్వర్ణ గాంధీని తయారు చేశారు. 25 మిల్లీ గ్రాముల బంగారంతో 4 ఎం ఎం ఎత్తు 1.5 వెడల్పుతో మూడు రోజులపాటు శ్రమించి రూపొందించడం జరిగింది.

గూగుల్ లో శోధించిన చిక్కని అద్భుత సూక్ష్మ కళాఖండాలు

గురివింద గింజలో ఇమిడే చదరంగం

గురివింద గింజ అందులో ఇమిడే చదరంగం, బల్ల పావులు 64 గళ్ళల్లో చదరంగం బల్లను ఆ గళ్ళలో ఇమిడే 32 చిన్న చిన్న పావుల్ని తయారు చేశాడు. అందులోనూ అన్నీ కలిపి 0.050 మిల్లీ గ్రాములే, ఇవన్నీ రూపొందించడానికి పట్టిన సమయం తొమ్మిది గంటలు

అతి చిన్న వెండి తాళం,తాళం చెవి

ప్రపంచంలోనే అతి చిన్న వెండి తాళం తాళం చెవి 8 లివర్లు ఉపయోగించి రూపొందించాడు.రోజుకు ఏడు గంటల చొప్పున సమయాన్ని కేటాయించి 3 రోజుల్లో 21 గంటల్లో దాన్ని పూర్తి



విద్యుత్ బల్బులో బతుకమ్మ

చేశాడు. దీని బరువు 0.700 మిల్లి గ్రాములు,ఎత్తు9.6 ఎం ఎం, ఇది మామూలు తాళం మాదిరిగా పనిచేయడం మరో విశేషం,దీనికి లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది.

ఈగ తలకు హెల్మెట్ 0.030 మిల్లీ గ్రాముల బరువుతో ఈగతలకు అమరే హెల్మెంట్ తయారు చేశాడు.

విద్యుత్తు బల్బులోపల అమరవీరుల స్తూపం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ బల్బు లోపల 98 ఫైబర్ ముక్కలు ఉపయోగించి రోజుకు నాలుగు గంటల చొప్పున 20 గంటల్లో అమరవీరుల స్థూపాన్ని బల్బు లోపల అమర్చి అమరవీరుల గొప్పతనాన్ని చాటి చెప్పారు.దీనికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కింది.

విద్యుత్తు బల్బులో బతుకమ్మ తెలంగాణ ప్రజలు ప్రకృతిని కూడా ధైవస్వరూపంగా భావించి పూజిస్తారని అందుకే దసరా పండుగకు తంగేడు ఇతర పువ్వులతో బతుకమ్మను పేర్చి పూజిస్తారు,విద్యుత్ బల్బు లోపల కృత్రిమంగా తయారుచేసిన 14 వేల చిన్న చిన్న పువ్వులను ఉపయోగించి రోజుకు ఐదు గంటల చొప్పున శ్రమించి మూడు రోజుల్లో బతుకమ్మ కళాఖండాన్ని రూపొందించాడు.బల్బు ఇంటిలో వెలుగు బతుకమ్మ లోకానికి వెలుగు అంటూ తెలంగాణ గొప్పతనాన్ని చాటి చెప్పాడు.

సూది రంధ్రంలో 6 స్వర్ణ శివలింగాలు సూది రంధ్రంలో ఒక్క దారాన్ని దూర్చడానికి మనం ఆపసోపాలు పడతాం. అలాంటిది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూది రంధ్రంలో ఆరు స్వర్ణ లింగాలను ఆరు మిల్లి గ్రాముల్లో ఆరు గంటల సమయంలో ప్రణవ పంచాక్షరి రూపంలో ఒక్కో అక్షరానికి ఒక్కో శివలింగాన్ని అమర్చి శివయ్య పై ఉన్న తన భక్తిని చాటుకున్నాడు.


ఆవగింజ పై వినాయకుడి చిత్రం ఆవగింజ పై ఒకవైపు వినాయకుడి చిత్రాన్ని చిత్రించి మరోవైపు జై గణపతి కి జై అంటూ తెలుగు అక్షరాలను లిఖించాడు.


తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ అభినందనలు అందుకుంటూ

సూక్ష్మ ప్రతిభ కు గౌరవ డాక్టరేట్ సూక్ష్మ కళాకారుడు ముంజంపల్లి విద్యాధర్ ను గౌరవ డాక్టరేట్ వరించింది. కాలిఫోర్నియా బర్కిలి యూనివర్సిటీ అనుబంధ సంస్థ యునైటెడ్ తియోలాజికల్ యూనివర్సిటీ ఆయన ప్రతిభను గుర్తించి 2015 లో గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సత్కరించింది.

ప్రముఖుల అభినందనలు సూక్ష్మ కళా రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన ముంజంపల్లి విద్యాధర్ విశ్వకర్మ ను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర మొదటి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. నాటి


విద్యుత్తు బల్బులు అమరవీరుల స్తూపం



రాష్ట్రపతులు,గవర్నర్లు, ఐఏఎస్,ఐపీఎస్ అధికారుల అభినందనలు అందుకున్న ధన్యజీవి ముంజంపల్లి విద్యాధర్ విశ్వకర్మ అందుకున్న అవార్డులు మచ్చుకు కొన్ని, సూక్ష్మ కళా సామ్రాట్, సేవా భూషణ్, ఏపీజే అబ్దుల్ కలాం



ఎక్స్ లెన్సి,శిరోమణి, సూక్ష్మ కళా పరిపూర్ణ, లెజెండ్,సూక్ష్మ కళాబ్రహ్మ వంటి పలు అవార్డులు ఆయన ఖాతాలో చేరాయి.పలు జాతీయ అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పారు.



సూక్ష్మ కళాఖండాలతో మ్యూజియం ఏర్పాటే జీవిత లక్ష్యం తాను రూపొందించిన సూక్ష్మ కళాఖండాలతో హైదరాబాద్ లో మ్యూజియాన్ని ఏర్పాటు చేసి నగరానికి వచ్చే పర్యాటకులు సంధర్శించేలా ఏర్పాటు చేయాలనేది తన లక్ష్యం.

## బీజేపీ పార్టీలో సభ్యత్వం దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం

### -మారుతీ కిరణ్ బూనేటి



పరిగి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):
బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి, రాంపూర్, గ్రామాల్లో బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అయిన బీజేపీ సభ్యత్వం కోసం ప్రతి ఒక్కరు 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని మారుతి కిరణ్ బూనేటి కోరారు.
ఈ కార్యక్రమంలో కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, హరికృష్ణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, చంద్రలింగం, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు సంతోష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమన్న, గిరిజన ముంచ మండల అధ్యక్షులు మహేష్ కుమార్, బిజెపి మండల కార్యదర్శి చల్లాపూర్ కొండ ఆంజనేయులు, బిజెపి యువ నాయకులు శ్రీనివాస్, గాదె మల్లేష్, బాలకృష్ణయ్య, రజక్ భాష, కొత్తపేట వెంకటయ్య, ప్రభాకర్, రాంపూర్ రామకృష్ణ, చెక్కల లక్ష్మయ్య, వెంకట రాములు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర

### త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి): త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం



(నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు.ఈ క్రమంలోనే 18/09/24 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాదయాత్ర ప్రారంభించి నేడు ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు.ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు.వారి యోగక్షేమాలు తెలుసుకోని,తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి 7 వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యామని,ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు, వెంకట్రావు,ఏసీఆర్ఓలు నరేష్,సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని మృతి

రామగిరి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :
మండలంలోని రత్నాపూర్ గ్రామ యూపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాదండి.సదయ్య శనివారం మృతి చెందాడు.




ఎస్.జి.టి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సదయ్య గత జూలైలో మంథని మండలం పోతారం పాఠశాల నుండి రత్నాపూర్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన ఇతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని అంత్యక్రియలు గోదావరిఖనిలో జరిగగా, స్థానిక హెచ్.ఎం బుర్రి శ్యామ్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుని మృతికి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్ముల.రాజసంపాత్, మాజీ పాఠశాల చైర్మన్ నగునూరి శ్రీనివాస్ గౌడ్ సంతాపం వెలబుచ్చారు.

## బుగ్గరాం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో ఉచిత డెంటల్ క్యాప్ నిర్వహించిన్న మంచి మనుసున్న మారాజు డాక్టర్ శైలేందర్ రెడ్డి

ప్రజ జ్యోతి సెప్టెంబర్ 29 జగిత్యాల
జిల్లా బుగ్గారం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో పిల్లలకు ఉచిత డెంటల్ క్యాప్ నిర్వహించి వారికి కావాల్సిన మెడిసిన్స్ ని అందడం జరిగింది. పిల్లలు రోజు రెండుసార్లు బ్రెష్ వెయ్యాలని









నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు తెలియజేశారు. డాక్టర్ శైలజ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చాలావరకు నిర్వహించడం జరిగింది. వారి హాస్పిటల్ లో పేద ప్రజలకు ఫీజు విషయంలో కూడా వారు సేవ భావంతో ఉంటారని గ్రామస్తులు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని స్కూలు లో నిర్వహించిన సందర్భంగా టీచర్స్ డాక్టర్ శైలేందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రముక సింగర్ పై అత్యాచారానికి పాల్పడ్డ సింగర్ మల్లిక్ తేజ

### మామ కోడళ్ళ వరుసను దిగజార్చిన సింగర్ మల్లిక్ తేజ
### కళాకారుల వృత్తిని దిగజార్చిన సింగర్
### సంస్కృతికా సారధి ఉద్యోగిగా ఉంటూ వక్ర బుద్ధి

ప్రజ జ్యోతి జగిత్యాల జిల్లా. సెప్టెంబర్ 29
ఫోక్ సింగర్ మల్లిక తేజ పై జగిత్యాల పోలీస్ స్టేషన్లో ప్రముఖ సింగర్ కేసు నమోదు చేయడం జరిగింది. రెండు సంవత్సరాల నుంచి నన్ను వేధిస్తున్నాడని తరచు నాకు ఫోన్ చేస్తూ పెళ్లి చేసుకోవాలని బెదిరిస్తూ మా ఫ్యామిలీ వాళ్ళని బెదిరిస్తూ పలుమార్లు నాపై అత్తగారిని చేశాడని చెప్పి ఫిర్యాదు చేసింది



యువతి. వరుసకు మామ అవడంతో తండ్రి లాగా అని చనువుగా ఉంటే నాపై బలవంతానికి పాల్పడ్డాడు అంటూ సింగర్ వాపోడంతో పోలీసులు కేసును వేగవంతం చేశారు. మల్లిక్ తేజ సంస్కృత శాఖలో ఉద్యోగ ఉంటూ ఇంత దౌర్భాగ్యానికి పాల్పడడం సిగ్గుచేటు అని నిటిజన్లు అంటున్నారు. ఫ్లోక్ సింగర్ ముసుగులో ఆడవారిని లొంగదీసుకోవాలనుకునే వారిని కచ్చితంగా కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు కోరుకుంటున్నారు.

## ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాలకు హాజరైన టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు

జమ్మికుంట,సెప్టెంబర్29( ప్రజా జ్యోతి):
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 45వ ప్లీనరీ సమావేశాలకు హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ గవర్నర్ రాజ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, జర్నలిస్టుల సంక్షేమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆనందం, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతిరెడ్డి, కే బాబురావు ల తో పాటు హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజా ఖాన్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ లో ఫెయిల్

### రైతు భరోసా,రుణమాఫీ విషయంలో రైతన్నలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోసపెడుతుంది.
### వీణవంక మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.

వీణవంక సెప్టెంబర్29:(ప్రజా జ్యోతి)
వానాకాలం సీజన్ ముగింపుకు వస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించకుండా విధివిధానాలంటూ కాలయాపన చేస్తుందని రైతు రుణమాఫీ విషయంలో కూడా ఇదేవిధంగావ్యవహరిస్తుందని,రైతు రుణమాఫీ,రైతు భరోసా కాంగ్రెస్ సర్కార్ ఫెయిలయిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు.ఆదివారం రోజున వీణవంక మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పలు బూత్ లలో పర్యటించి నూతన సభ్యత్వాలు చేపట్టారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి సభ్యత్వ నమోదుపై బిజెపి కార్యకర్తలకు నాయకులకు తగిన దిశా మార్గదర్శనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుందన్నారు. రైతు భరోసా,రైతు రుణమాఫీ విషయంలో రైతాంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోస పెడుతుందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరానికి సీజన్కు రూ.7500 చొప్పున అందజేస్తామని చెప్పి, నేడు దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు.రైతు భరోసా సహాయం కోసం ఉపసంఘం కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక సదస్సులు నిర్వహించి,వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించి, కానీ నేటికీ హామీ మాత్రం నెరవేర్చకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.





ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ సక్రమంగా జరగలేదని, అనేక కారణాలతో చాలామందికి ఈ రుణమాఫీ వర్తించలేదన్నారు. రుణాలు మాఫీ కాని రైతులకు బ్యాంకులు తిరిగి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదని, ఫలితంగా రైతులకు రుణాలు దక్కక,పెట్టుబడి సా యం అందక, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదని,ఎన్నికల సందర్భంగా రైతుల పట్ల కపట ప్రేమను చూపెట్టి,నేడు రైతాంగాన్ని మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉంటే వెంటనే రైతు భరోసా,రుణమాఫీ ని వెంటనే పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుల రామిడి ఆదిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శి సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ సీఎచ్ నరసింహ రాజు,సంజీవరెడ్డి కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి సమ్మిరెడ్డి, నాయకులూ దేవేందర్ రెడ్డి,శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు కోమల్ రెడ్డి,శ్రీనివాస్, గణేష్,రాజు,రాజయ్య,హరీశ్, శంకర్,కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా రెనే హాస్పిటల్ లో వైద్య విద్యార్థుల సదస్సు విజయవంతం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
వరల్డ్ హార్ట్ డే ని పురస్కరించుకొని స్థానిక రెనె హాస్పిటల్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ కార్డియాలజీ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన ప్రాథమిక వైద్య పరీక్ష అయిన ఇసిజి పై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును డా. దినకర్, డా రాజా విజయేంద్ర రెడ్డి, డా మహమ్మద్ యూసుఫ్ రఫీ గారు అధ్యక్షత వహించారు.ఈ వైద్య సదస్సుకు ముఖ్య అతిథిగా వృత్తి పరంగా వైద్యులు అయినా మనకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితో పాటు సీనియర్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి, ఫీజీషియన్లు డా. డి సి తిరుపతి రావు, డా. రఘురామన్, సీనియర్ పిల్లల వైద్య నిపుణులు డా.లక్ష్మణ్, డా. రమ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.బండారి రాజ్ కుమార్, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తన విద్యార్థి జీవితాన్ని గుర్తుచేసుకున్నారు, ప్రతి ఒక్కరు తమ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇలాంటి వైద్య సదస్సులు నిర్వహించడం ద్వారా వైద్యులు తమ విజ్ఞానాన్ని ఇంకా మెరుగు పరుచుకోవచ్చని ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెనే కార్డియాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వాకథాన్, వైద్య విద్యార్థులకు సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు మరియు సి పి ఆర్ శిక్షణ లాంటి ఎన్నో కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, రెనే హాసిటల్ లో చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు అన్ని రకాల గుండె జబ్బులకు వైద్యం అందించే అత్యాధునిక వైద్య సదుపాయాలు కలవమని, ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన క్యాష్ లేస్ వైద్య సదుపాయం కలదని దీని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య సదస్సుకు సుమారు 130 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరైనారు. ఇంకా ఈ కార్యమంలో డా.కృష్ణా రెడ్డి, డా.లతిష్ రెడ్డి, డా.నిఖిల్ లక్ష్మణ్,రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం

బస్సులను కరీంనగర్ కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్ తో పాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్ కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు.మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని అన్నారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు.హా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు.
టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ. అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్ గా నడుస్తాయని, తక్కువ సమయంలోనే కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు చేరుకోవచ్చని అన్నారు. ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు.హా మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి అనూహ్య




స్పందన వస్తోందన్నారు. 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని.. రూ.100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు.
ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు. 12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్‌హాగ్జరీహాస్సులు హైటెక్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంది. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంది.హాబస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చు. ఫుల్ చార్జింగ్ కు రెండున్నర గంటల సమయం పడుతుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉంది.

## టీబీజీకేఎస్ ఒక మునిగిపోయిన నావ

రామగిరి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :
టీబీజీకేఎస్ ఒక మునిగిపోయిన నావ అనీ, గడిచిన గుర్తింపు ఎన్నికల్లో ఓడిపోయి నెల రోజులు గడవక ముందే యూనియన్ పదవులకు రాజీనామా చేసి ఐఎన్టీయోసీ లో చేరడానికి కాంగ్రెస్ మంత్రులు చుట్టూ ముగ్గురు నాయకులు తిరుగుతున్నారని పేర్లు ప్రస్తావించకుండా ఆయన వారిని విమర్శించారు. ఒసిపీ-2 లో పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మవలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపుకోలేక పోయాడన్నారు. సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో , జెన్ కో లు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి, దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని ధ్వజమెత్తారు. శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి మరి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం అనే మింటింగ్ లో గొప్ప గొప్ప హామీలు ప్రకటించి ఒక్కటి కూడా అమలు జరపలేదనీ, కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు . అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదని, పది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని, నూతన ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి కొత్తగనులు ప్రారంభించకపోగా ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడనీ ఏద్దేవా చేశారు. సింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేస్తానని, సింగరేణి ద్వారా ఇండోనేషియాలో, ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్పాలు పలికి ఒక్క దేశంలో కూడా గనులు ప్రారంభించలేదన్నారు. కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల ,అనేకమంది వారసులకు




వయసు బారు అయింది కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే, అది చేస్తానని హామీ ఇచ్చి ఆ మాట నిలుపు కొలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నెలల వ్యవధిలో నెరవేర్చామన్నారు. కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి అసెంబ్లీలో హడావిడి చేశాడే కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మాయమాటలను కార్మికులు నమ్మలేదు కాబటట్టే కెసిఆర్ మోసాన్ని పసిగట్టి మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని. ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి మంత్రులు చుట్టూ తిరుగుతున్నారని వారికి సిగ్గు ఉండాలని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగిందనీ, పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, ఇదేకాక బీఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొన్ని ఉద్యోగ నియామక పరీక్షలో అక్రమాలు జరగా అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్బల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందనీ, బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరం జరిగిందనీ, సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందన్నారు. గతంలో కన్నా ఎక్కువ లాభాలు ఇచ్చిన కొందరు పని లేని వారు పని గట్టుకొని కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారని కార్మికులు గమనించాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికీ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్న తరుణంలో పనిగట్టుకొని కార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు. అనంతరం ఐఎన్టీయూసీ పనితీరుపై ఆకర్షితులై 100 మంది వివిధ యూనియన్ల నుండి జనక్ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో చేరికాయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్, మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు గిరవేణి కొమరయ్య, బిక్ష నాయక్, మంగయ్య, బుచ్చయ్య, చంద్రశేఖర్, సందెల కుమార్, సుగంధర్, సురేష్, వెంకటేశ్వర్లు, బుద్ధ సదానందం, మడ్డి రాజ్ కుమార్, మందల కొమురయ్య, ఎల్లంకి రామారావు, సమ్మిరెడ్డి, తాటికొండ మొగిలి, సత్తన్న, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పునర్నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించిన జియం

ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే కాలనీ సింగరేణి స్కూల్ మైదానంలో




పునర్నిర్మాణం చేసిన బాస్కెట్ బాల్ కోర్టును శనివారం రాత్రి ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మైదానంలో సెంట్రల్ లైటింగ్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, అదేవిధంగా పిల్లలకోరకు పార్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డీజిఎం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, డిజియం (సివిల్) రవి కుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ నాగరాజు నాయక్, గుర్తింపు సంఘ నాయకుడు బాలాజీ, ప్రాతినిధ్య సంఘ నాయకుడు యాదగిరి, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బంజర సేవా సమితి స్కూల్ ను సందర్శించిన జియం

ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఇల్లందు నియోజకవర్గంలోని గార్ల మండలంలోని బంజర సేవా సమితి స్కూల్ ను




సందర్శించారు. ఈ సందర్బంగా జియం మాట్లాడుతూ ఇటీవల పాఠశాల యాజమాన్యం అభ్యర్ధన మేరకు సింగరేణి సంస్థ గౌరవ సి అండ్ యండి బలరాం మంచి మనసుతో సంస్థ యొక్క కార్పొరేట్ సామాజిక భాద్యతలో భాగంగా రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటి వారికి ప్రేరణాత్మక సందేశాన్ని అందించి, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సివిల్ ఇంజనీర్ వెంకటేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం మంజూరు చేయాలి: రేపాకుల శ్రీనివాస్

ఘనంగా సిపిఎం కోయగూడెం గ్రామ మహాసభ.

టేకులపల్లి, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి : పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం కోయగూడెం గ్రామ లో సిపిఎం గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ఇంటి స్థలం లేక, ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గం లో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కోయగూడెం గ్రామంలో ఘనంగా సిపిఎం మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కుంజ రామస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలో సిపిఎం నూతన కార్యదర్శి గా పూనెం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, మాజీ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కుంజ రామస్వామి,పూనెం చంద్రశేఖర్,చీమల నర్సింహారావు, పాపయ్య,గంగారపు వెంకన్న, నాగేశ్వరరావు,పూనెం రమేష్, వెంకటేష్,బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.






# ఆగని పాన్ మసాలా దందా...?

పెట్టేవాడు మన వాడైతే ఎక్కడ కూర్చున్న కడుపు నిండా పెడతాడనే నానుడి మాట ఇల్లందులో దర్జాగా కోనసాగుతున్న పాన్ మసాలా, అంబర్ దందా నిర్వాహకులను చూస్తే నిజమనేది స్పష్టమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పాన్ మసాలా, అంబర్ అమ్మకాలను నిషేధించినా కానీ ఇల్లందులో మాత్రం ఆమ్ బజార్ అడ్డాగా మూడు అంబర్లు, ఆరు పాన్ మసాలాలుగా విరాజిల్లుతూనే ఉ ందనే విమర్శలు ఉన్నాయి. అసలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాన్ మసాలా, అంబర్ అమ్మకాలను చేపడుతున్న ఓ వ్యక్తికి ఎందుకు అంత ధైర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## నిర్వాహకులకు ఎందుకంత ధైర్యమో...!

-అధికారులకు తెలియడం లేదా...?
-రోజుకు రూ. లక్షల్లో దందా...?
-ఆ దందాలో ఆయనది అందే వేసిన చేయి...!
-పట్టుకొని కేసులు నమోదు చేసిన మారని పంథా..!
-గోడౌన్ లో భారీగా నిల్వలు
-దాడులు చేస్తే అసలు బట్టబయలు...!
-జిల్లా అధికారులు జర దృష్టి సారించరూ..!



ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పాన్ మసాలా, అంబర్ లను సదరు నిర్వాహకుడు పెడచెవిన పెడుతూ తగ్గేదేలే అన్న విదంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లందులోని ఆమ్ బజార్ అడ్డాగా కొనసాగుతున్న పాన్ మసాలా, అంబర్ దందా సంబంధిత శాఖల అధికారులకు తెలియడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ దందా రోజుకు రూ. లక్షల్లో నడవడం ఆశ్చర్యకరమైన విషయమనే చెప్పొచ్చు. ఈ పాన్ మసాలా, అంబర్ దందాలో ఆ వ్యక్తిది అందవేసిన చేయి అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత గత నెలలో ఆ దందా నిర్వాహకుడు పోలీసులకు పట్టుబడి కేసు నమోదు అయినప్పటికీ పాన్ మసాలా, అంబర్ అమ్మకాలను మాత్రం కొనసాగించడం జరుగుతుందని చర్చ ఇల్లందులో జోరుగా కొనసాగుతుంది. సదరు దందా నిర్వాకుడు రాత్రికి రాత్రి భారీగా పాన్ మసాలా, అంబర్ నిల్వలను గోడౌన్ లో భద్రపరచుకొని దర్జాగా విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. ఆ దందా నిర్వాహకుడి వద్దకు పాన్ మసాలా, అంబర్ కోసం వెళ్లిన వారికి మీరు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా సరుకు తీసుకొని వెళ్లమని చెబుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. సంబంధిత శాఖల అధికారులు ఆ దందా నిర్వాహకుడికి చెందిన గోడౌన్లలో దాడులు చేస్తే భారీగా పాన్ మసాలా, అంబర్ నిల్వలు బయటపడే అవకాశం లేకపోలేదు. ఆ దిశగా అధికారులు ముందుకు వెళ్తారా అనేది తెలియాల్సి ఉంది. ఇల్లందులో కొనసాగుతున్న పాన్ మసాలా, అంబర్ దందాపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పాన్ మాసాలా, అంబర్ అమ్మకాలకు చెక్ పెట్టి వాటికీ బానిసలైన వారి ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు..

## కెఓసి బొగ్గు ఉత్పత్తి, ఉత్పదకత, రవాణాపై సమీక్షా

టేకులపల్లి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసిలో ఆదివారం ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయంలో ఏరియా జియం జాన్



ఆనంద్ అధికారులతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పదకత, రవాణాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి, ఉత్పదకత, రవాణా వివరాలపై సంభందిత గని అధికారులతో చర్చించిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి సంభందిత అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారు బొగ్గు రవాణా లారీ యాజమాన్యం, బొగ్గు వినియోగదారుల యాజమాన్యంతో (నవ భరత్, ఐటిసి) చర్చలు జరిపి, రవాణాను పెంచాలని కోరారు. అనంతరం సంస్థకు సంబందించిన స్టాక్ హోల్డర్స్ అందరికి బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్ ఇతర విభాగ అధిపతులు అధికారులు, లారీ యాజమాన్య, నవ భరత్, ఐటిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని రావుస్ వైద్యశాల వైద్యులు డా. రవికుమార్, డా. కల్పనలు సూచించారు. ఆదివారం పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యంతో చదివితే వారు అనుకున్న ఉన్నత స్థాయికి చేరుకోగలరని తెలిపారు. విద్యార్థుల కదలికల పట్ల తల్లిదండ్రులు సైతం శ్రద్ధ వహించాలని కోరారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇల్లందుతో పాటు రాష్ట్ర స్థాయిలో సాహితీ కళాశాల యాజమాన్యం విద్యలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డును ప్రధానం చేశారు. అదేవిదంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎంపీ నాగిరెడ్డి, మాదినేని శ్రీనివాస్, డా. కెవిస్వి సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.






## సిపిఎం సందర్భంగా శాఖ కార్యదర్శిగా రాయి రాజా

చంద్రుగొండ, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి: సిపిఎం చంద్రుగొండ శాఖ కార్యదర్శి గా రాయి రాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సిపిఎం గ్రామ శాఖ నాలుగో మహాసభ వంకాయలపాటి శ్రీనివాసరావు నగర్, దాసరి సీతారాముల ప్రాంగణంలో ఎస్కే నాగుల్ మీరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాయి రాజాను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు పాల్గొన్నారు. ఈ మహాసభలో జాతీయ, అంతర్జాతీయ, స్థానిక రాజకీయ రిపోర్టును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం భారత



కమ్యూనిస్టు ఉద్యమాలకు, పేద ప్రజలకు తీవ్రమైన నష్టమని అన్నారు. అర్హులైన ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని ప్రధాన సెంటర్లో మూత్రశాలలు, లైబ్రరీ ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పెద్దిని వేణు మండల కమిటీ సభ్యులు పెద్ద వెంకటేశ్వర్లు,రాముడు, వెంకటాచారి ,బాబు, పి వీరభద్రరావు, మిర్యాల మోహన్రావు ,నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, అప్పాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి పై ఈడీ దాడులు ముమ్మాటికి బీజేపీ కుట్ర - ఎండి అఫ్రోజ్ బాషా



టేకులపల్లి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు, ఆఫీసు, తన సన్నిహితుల ఇంటిపై ఈడి దాడులు ముమ్మాటికి బిజెపి కుట్రనే అని ఇల్లందు నియోజకవర్గ ముస్లిమ్స్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ బాషా ఆరోపించారు. ఆదివారం టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, మచ్చలేని చంద్రుడు, పేద ప్రజల పెన్నిధి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు, ఆఫీసులపై, 16 చోట్ల ఈడి దాడులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలలో పెరుగుతున్న ఆదరణను ఆయనను ప్రజల నుంచి దూరం పెట్టడానికి, ఆయనంటే ప్రజల్లో ద్వేషం కలిగేలా, బిజెపి ప్రభుత్వం దాడులు చేపిస్తుందని విమర్శించారు. ఇప్పుడు, ఎప్పటికీ పొంగులేటి శీనన్నపై ప్రజల్లో అభిమానం ఎప్పటికి తరగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టేకులపల్లి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా అక్టోబర్ 10న ఇండియన్ ఆయిల్ రేస్

- శ్రీనగర్ నుండి ప్రారంభం కానున్న 2వ ఎడిషన్ రేస్
- అక్టోబర్ 10న ప్రారంభం కానున్న అల్ట్రా సైక్లింగ్ రేస్
- ఈ పోటీ పూర్తి చేస్తే రేస్ అక్రాస్ అమెరికాకు అర్హత

బంజారాహిల్స్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి) : దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన ప్రముఖ ఇండియన్ ఆయిల్ రేస్ 'అల్ట్రా సైక్లింగ్ రేసు' రెండవ ఎడిషన్ జమ్మూ అండ్ కాశ్మీర్లోని శ్రీనగర్ నుంచి అక్టోబర్ 10న ప్రారంభం కానుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రేసు భారత్ లోని కాశ్మీర్ నుంచి ప్రారంభమై దక్షినాది చివర తమిళనాడులోని కన్యాకుమారి వద్ద ముగుస్తుంది. ఈ రేస్ లో భాగంగా 3758 కి.మీల




అసాధారణ దూరాన్ని పూర్తి చేయనున్నారని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ( ఐఓసిఎల్) ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుందని, ఈ రేసుతో దేశంలోని క్రీడల వృద్ధికి సంస్థ నిబద్ధతను ప్రదర్శిస్తుందని, దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఇండియన్ ఆయిల్ రేస్ భారత్ లోని సైక్లింగ్ కు సరికొత్త బెంచ్‌మార్క్‌లను చేస్తోందని, అంతేకాకుండా పాల్గొనే వారందరికీ అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలనే లక్ష్యంతో అనువైన, సురక్షితమైన రేసును నిర్వహిస్తుందని పేర్కొన్నారు. 12రాష్ట్రాల గుండా దాదాపుగా 3,758 కిలోమీటర్ల అసాధారణ దూరాన్ని కవర్ చేసే ఈ రేసు విభిన్న ప్రకృతి దృశ్యాలు, వాతావరణాల పరిస్థితులు, భూభాగాలను దాటుకుంటూ చేసే ప్రయాణంలో పాల్గొనేవారి ఓర్పుకు అతి పెద్ద పరీక్ష అన్నారు. దేశవ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ రేస్‌ను పూర్తి చేసిన వారందరూ..ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అల్ట్రా-5సైక్లింగ్ రేసు అయినటువంటి రేస్ అక్రాస్ అమెరికాలో పాల్గొనేందుకు స్వయంగా అర్హత పొందుతారని పేర్కొన్నారు.

## నేడే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశం

బషీరాబాద్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో నవాంధ్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం రోజు సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం సీఈఓ బంద్యప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయము 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశం చైర్మన్ అల్లాపురం వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన కొనసాగుతుందని అన్నారు. సంఘం సభ్యులు రైతులు సహకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఎల్మకన్న సహకార సంఘం సర్వసభ్య సమావేశం

-హాజరుకానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం ఎల్మకన్న ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం రోజు తాండూర్ పట్టణంలోని సల్లా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఉంటుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ (పిఎసిఎస్) ఎల్మకన్న సహకార సంఘం, అలాగే యాలాల కోపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఉ



ంటుందని చెప్పారు.ఇట్టి సమావేశానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. తదుపరి యాలాల మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సమావేశానికి ఆయా సంఘాల పరిధిలో గల డైరెక్టర్లు రైతులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## కోట్ పల్లి ప్రాజెక్ట్ కు పర్యాటకుల తాకిడి

ధారూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఆదివారం సెలవు దినం కావడంతో మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్ట్ కు



వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చి ప్రకృతి అందాలను వీక్షిస్తూ ప్రాజెక్ట్ లో కయా కింగ్ వారు ఏర్పాటు చేసిన బోటింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు.మరి కొంతమంది పర్యాటకులు కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు చేస్తూ ఎంజాయ్ చేశారు.

## మృతుడి కుటుంబానికి గ్రామస్తులు తోటి స్నేహితుల ఆర్థిక సహాయం

నవాబుపేట్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) అక్నాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాఘవులు పెయింటింగ్ వేస్తూ శుక్రవారం అకాల మరణం చెందడంతో అదే గ్రామానికి చెందిన స్నేహితులు ఊహించని రీతిగా జరిగిన ఈ ప్రమాదానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. శుక్రవారం రాఘవులు మరణించిన విషయాన్ని తెలుసుకున్న 2004- 2005 పదవ తరగతి మిత్రులు తమ వంతు కుటుంబానికి



అండగా నిలవాలని 10800 రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అన్నారు. మరణం అనేది సహజం కాబట్టి ఊహించని రీతిగా జరిగిన ఈ ప్రమాదానికి చిరకాల స్నేహితుడు కాబట్టి మా వంతు సహాయంగా కుటుంబానికి నేడు అండగా నిలబడమన్నారు. అందరితో మమేకమై కలిసి ఉండే మిత్రుడు నేడు మా మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అతను భౌతికంగా లేకపోయినా మా పట్ల అతను చూపిన ప్రేమ స్నేహభావం ఈ అభిమానం ఎప్పటికీ చెరిగిపోవున్నారు. రాఘవులు కుటుంబానికి మా వంతు సహాయముగా ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. అక్నాపూర్ గ్రామానికి చెందిన నాయకులతో పాటు గ్రామస్తులు మేము సైతం అంటూ చెందాలు పోగుచేసి ఆ కుటుంబానికి 23,720 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ రాఘవులు కుటుంబం నర్సింలు,సురేష్, శ్రీకాంత్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామస్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరకు ప్రభుత్వం స్వస్తి?!



మొదటిపేజీ తరువాయి..

ఈ విషయం కూడా కీలక పాత్ర పోషించిందని చెప్పుకోవాలి. అది గ్రహించిన తాజా సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ కానుకలో మార్పులు, చేర్పులు చేయడం జరిగింది. అయితే తాజాగా 500 రూపాయల విషయంలో కూడా వివాదం చెలరేగుతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ మహిళా మణులు... చీర కొనుక్కోవడం కోసం నాకు 500 రూపాయలు చాలదని, వెయ్యి రూపాయలు కావాలని అడుగుతున్నట్టు తెలంగాణలో గుసగుసలు వినబడుతున్నాయి. మరి సీఎం రేవంత్ రెడ్డి తమ ఆడంగుల గొంతెమ్మ కోర్కెలు తీరుస్తాడో లేదో చూడాలి మరి! కాగా.. ఒకవేళ ప్రభుత్వం బతుకమ్మ కానుక మార్పు చేసి నగదు రూపంలో చీరలను ఇవ్వాలనే నిర్ణయం తీసుకుంటే మళ్ళీ చేనేత కళాకారులు రోడ్డునపడే అవకాశం ఉంది. చేనేతనే ఉపాధిగా మలుచుకొని ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్న చేనేత వృత్తిఅదారులు మల్లి గడ్డుకాలం ఎదుకోవాల్సి వస్తుంది. గత ప్రభుత్వం చేనేత వృత్తి దారుల కష్టాలను గుర్తించి బతుకమ్మ కనుక రూపంలో వారికి ఉపాధిని కల్పించి ప్రతీ ఏటా ఆర్డర్లను ఇచ్చి ఆదుకుంది. కాని ప్రస్తుత ప్రభుత్వం ఒకవేళ అలంటి నిర్ణయం తీసుకుంటే వారి ఉపాధికి బీటలు వారే అవకాశం ఉంది. అదేవిధంగా చేనేత వస్త్రాల ఉపయోగం కూడా మరుగున పడే అవకాశం ఉంటదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## తెలంగాణపై ప్రధాని ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి..

మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ పలు అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా తెలంగాణకు సంబంధించి రాష్ట్ర ప్రజలను పొగడ్తలతో ముంచెత్తారు. ప్రతి నెల చివరి ఆదివారం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మ్మోదీ మాట్లాడుతున్న విషయం తెలిసిందే.తెలంగాణ ప్రజలను ప్రధాని మోదీ మెచ్చుకున్నారు. అనుకున్న లక్ష్యం కంటే మొక్కలను అధిక సంఖ్యలో నాటారన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రజలు సరికొత్త రికార్డు సాధించారని తెలిపారు. తెలంగాణతో పాటు ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు సైతం కొత్త రికార్డును నెలకొల్పినట్లు పేర్కొన్నారు. ఇదంతా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా జరిగింది. ఇదిలా ఉండగా, ఈ మన్ కీ బాత్ చాలా ప్రత్యేకమైంది. నేటితో మన్ కీ బాత్ 10 ఏళ్లు పూర్తి చేసుకుంది. 2014 అక్టోబర్ 3న దసరా పండుగ సమయంలో మన్ కీ బాత్ తొలి ఎపిసోడ్ ప్రారంభమైంది. ఈ మేరకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్న వివిధ టీవీ ఛానళ్లు, ప్రాంతీయ టీవీ ఛానళ్లు, యూటూబర్స్ కి ధన్యవాదాలు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ



జూన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటి తల్లి పేరు పెట్టాలని చెప్పారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలు రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేశాయి. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా దాదాపు 80 కోట్ల మొక్కలు నాటడంతో తమ లక్ష్యాన్ని చేరుకున్నట్లు కేంద్ర పర్యావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కలు నాటేందుకు ఆసక్తి కనబర్చింది. కాగా, అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మొక్కలు నాటింది. దీంతో తెలంగాణలో గ్రీనరీ బాగా పెరిగింది. ఈ మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొత్తూరు నుర్వి రాజశేఖర్ మొక్కలు నాటుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు.

## బాలికపై యువకుడి అత్యాచారం...

గ్రామస్థుల ఆందోళన విషయం తెలియడంతో పోలీసులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే, గ్రామస్థులు



సదరు యువకుడు పరారయ్యాడు. దీంతో కోపం పట్టలేక నిందితుడి ఇంటికి గ్రామస్తులు నిప్పు పెట్టారు. పోలీసుల ముందే ఇంటి ముందున్న కార్లను మహిళలు ధ్వంసం చేశారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా నిందితుడి ఇంటిపై దాడి చేశారు. సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో చోటుచేసుకుందీ ఘటన.. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బాలికపై గ్రామానికే చెందిన ఓ యువకుడు అత్యాచారం చేశాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మండిపడ్డారు. చుట్టుపక్కల వారితో కలిసి నిందితుడి ఇంటికి వెళ్లారు. అత్యాచారం విషయం తెలిసి గ్రామస్థులంతా అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలిసి నిందితుడు పరారయ్యాడు.

వెనక్కి తగ్గలేదు. ఆగ్రహంతో నిందితుడి ఇంట్లో పెట్రోల్ చల్లి నిప్పంటించారు. ఇంటి ముందు నిలిపిన వాహనాలపై మహిళలు దాడి చేశారు. అద్దాలు పగలగొట్టారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేసి గ్రామస్తులను చెదరగొట్టారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :

గుండ్లకుంటకు చెందిన మాలల ఉ షప్ప(48) శనివారం రాత్రి ఎవరికి తెలియకుండా హస్నాబాద్ చెరువుకు రహస్యంగా చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో ఆకస్మాత్తుగా చెరువు లో మునిగి ప్రమాదవశత్తు మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఆదేశానుసారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివ రాములు గౌడ్ తెలిపారు.



## రూ.32,237 కోట్లతో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ

మొదటిపేజీ తరువాయి..

పరుగులు తీయనుంది. మొదటి దశలో మూడు కారిడార్లలో మెట్రో రైలు 69 కిలోమీటర్ల మేర పరుగులు తీస్తోంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు విస్తరిస్తారు. రెండో దశ పూర్తయితే మొత్తం 9 కారిడార్లలో 185 కిలోమీటర్ల పరిధిలో మెట్రో రైలు పరుగులు తీయనుంది. రెండో దశలో ఎయిర్ పోర్ట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రో రైలు వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆరాంఘర్-బెంగళూరు రహదారిపై కొత్త హైకోర్టు మీదుగా ఎయిర్ పోర్టుకు మెట్రో రైలు మార్గం ఏర్పాటు చేయనున్నారు. కారిడార్-4లో నాగోల్ నుంచి శంషాబాద్ వరకు 36.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గానికి ప్రభుత్వ ఆమోదం లభించింది. ఎయిర్ పోర్టు కారిడార్ లో సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరం భూగర్భంలో మెట్రో రైలు ప్రయాణించనుంది. ఫోర్త్ సిటీకి రూ.8 వేల కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలును తీసుకురానున్నారు. మెట్రో రెండో దశ డీపీఆర్ లను త్వరలోనే కేంద్రం అనుమతి కోసం పంపనున్నారు.



## సహకార సంఘం మహాజనసభ

కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్:

కొడంగల్ మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ ఆదివారం పిఎస్ సిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ అధ్యక్షతన



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి జమ ఖర్చులను సంఘ కార్యవర్గ సభ్యులు అనుమతించడం జరిగిందన్నారు. సహకార సంఘ కార్యాలయ ఆవరణ యందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణములు ఇవ్వాలని, అసైన్డ్ భూములకు రుణాలు ఇచ్చేందుకు ఎండిసిసిబి అధ్యక్షులకు, సీఈవో లకు కోరాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కొల్లూరు నారాయణ. నర్సా నాయక్. ముదేలి రాఘవేందర్ రెడ్డి. చిదిరి వినోద్ కుమార్. దత్తు రెడ్డి. బుగ్గప్ప. పకీరప్ప .మాల రామప్ప. గొల్ల ఎల్లమ్మ. మాల సాయమ్మ సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన మజీద్ కమిటీ సభ్యులు

కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :

మైనార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో నాతే షరీఫ్ అనే అంశంపై కొడంగల్ పట్టణంలోని మక్కా మసీదులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మజీద్ కమిటీ సభ్యులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ రషీద్, కరీం, షేక్ ఆదిల్, మక్సూద్, ఆసిఫ్ ఖాన్, వాహెద్, అబ్దుల్ రహీం, సయ్యద్ మునీర్, అజీమ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967